www.prajavinikidi.com

RNI.No :TELTEL/2023/85745

# ప్రజా వినికిడి

మా అక్షరం-మీ ఆయుధం

తెలుగు దినపత్రిక

విలేకరులు కావలెను

తెలంగాణ, ఆంధ్ర రాష్ట్ర వ్యాప్తంగా వెలువడుచున్న

ప్రజా వినికిడి

తెలుగు దినపత్రిక నందు పనిచేయుటకు

జర్నలిజంపై ఆసక్తి కలిగిన విలేఖరులు కావలెను

ఆసక్తి గలవారు సంప్రదించండి

8978701613,7013016545

సంపుటి - 3 సంచిక -97 ఆదివారం 6 జులై 2025 ఎడిటర్ : మారేపల్లి అశోక్ పేజీలు -8 వెల - 3/-

Published From Hyderabad : Cerculated in Hyderabad Rangareddy,Nalgonda,Khammam,Warangal,Mahaboobnagar,Medak and All Distircts

## చిన్నారులపై లైంగిక దాడి కేసుల్లో

# కఠిన శిక్షలు

### లైంగిక దాడులపై సదస్సులో సీఎం రేవంత్ రెడ్డి

- సామాజిక మాధ్యమాల విషయంలో జాగ్రత్తలు
- లైంగిక వేధింపుల నుంచి పూర్తిస్థాయి రక్షణకు చర్యలు
- పిల్లలు, మహిళల రక్షణకు అత్యంత ప్రాధాన్యం ఇస్తున్నాం



**హైదరాబాద్,జులై 5ప్రజావినికిడి**

చిన్నారులు, మహిళల భద్రతకు తమ ప్రభుత్వం అధిక ప్రాధాన్యత ఇస్తోందని సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. భరోసా కేంద్రాల ద్వారా బాధితులకు అండగా ఉంటున్నట్లు చెప్పారు. 'లైంగిక దాడుల బాధిత చిన్నారుల రక్షణ, భద్రత' అంశంపై హైదరాబాద్‌లో నిర్వహించిన సదస్సులో ఆయన మాట్లాడారు. చిన్నారులపై లైంగిక హింసను అందరూ ఖండించాలన్నారు. ఇలాంటి కేసుల్లో నిందితులను కఠినంగా శిక్షిస్తామని హెచ్చరించారు. సామాజిక మాధ్యమాల విషయంలో ప్రజలు జాగ్రత్తగా ఉండాలని సూచించారు. సదస్సులో సుప్రీంకోర్టు జడ్జి జస్టిస్ సూర్యకాంత్, హైకోర్టు న్యాయమూర్తులు, డీజీపీ జితేందర్, పోలీసు ఉన్నతాధికారులు పాల్గొన్నారు. స్టేట్ లెవెల్ స్టేక్ హోల్డర్స్ కన్సల్టేషన్ మీట్-2025 కార్యక్రమం నిర్వహించారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా సీఎం రేవంత్ మాట్లాడుతూ.. వాయిస్ ఫర్ ది వాయిస్ లెస్ అనే థీమ్ తో.. తమ బాధను చెప్పుకోలేని వారికి రక్షణ కల్పించేందుకు ప్రస్తుత పరిస్థితుల్లో ఇలాంటి రాష్ట్రస్థాయి సమావేశం ఏర్పాటు చేయడం చాలా అవసరం అన్నారు. ఎంతో కీలకమైన అంశంపై సద స్సు నిర్వహిస్తున్న తెలంగాణ పోలీసు, ఇతర నిర్వా హకులను అభినందిస్తున్నా.. ఇలాంటి

## ఎన్‌డిఎకు జాతి ప్రయోజనాలే ముఖ్యం

- ఏ దేశంతో అయినా ఒప్పందాల్లో ఇదే ప్రధానం
- కాంగ్రెస్ విమర్శలను తిప్పికొట్టిన కేంద్ర మంత్రి పీయూష్ గోయల్



**న్యూఢిల్లీ జులై 5ప్రజావినికిడి** ఎన్డీఏ ప్రభుత్వానికి జాతీయ ప్రయోజనాలే మొదటి ప్రాధాన్యత అని కేంద్ర వాణిజ్యశాఖ మంత్రి పీయూష్ గోయల్ పేర్కొన్నారు. దేశ ప్రయోజ నాలను దృష్టిలో పెట్టుకొని సుంకాల విషయంలో ప్రధాని ఓ నిర్ణయం తీసుకుంటారని స్పష్టం చేశారు. గత ప్రభుత్వం దేశ ప్రజల గురించి పట్టిం చుకోక పోవడం వల్ల

మిగతావి 2లో

## ట్రంప్ సుంకాలకు తలొగ్గుతారు చూడండి

- పీయూష్ గోయల్ వ్యాఖ్యలకు రాహుల్ కౌంటర్



**న్యూఢిల్లీ,జులై 5ప్రజావినికిడి**

ట్రంప్ సుంకాలకు ప్రధాని మోదీ తలొగ్గు తా రని.. తన మాటలు నమ్మ కపోతే రా సిపెట్టుకోవాలని విపక్షనేత రాహుల్‌గాంధీ వ్యాఖ్యానించారు. అమెరికాతో వాణిజ్య

మిగతావి 2లో

## అధ్యక్ష బాధ్యతలు స్వీకరించిన

# రామచంద్రరావు

- గజమాలతో సత్కరించిన బిజెపి అగ్రనేతలు
- బిజెపి విధానాలు నచ్చని వారు పార్టీని వీడినా నష్టం లేదు
- మీడియా సమావేశంలో కొత్త అధ్యక్షుడి స్పష్టీకరణ



**హైదరాబాద్,జులై 5ప్రజావినికిడి** భాజపా తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడిగా ఎన్.రామచందర్ రావు శనివారం బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా కాషాయ నేతలు ఆయన్ను గజమా లతో సత్కరించారు. హైదరాబాద్ నాంపల్లిలోని బీజేపీ రాష్ట్ర ప్రధాన కార్యాలయంలో రాష్ట్ర అధ్యక్ష బాధ్యతలను రామచందర్ రావుకు కిషన్ రెడ్డి అప్పగించారు. ఈ సందర్భంగా కొత్త అధ్యక్షుడికి బీజేపీ శ్రేణులు అభినందనలు తెలిపారు. బాధ్యతల స్వీకరణ అనంతరం రామచందర్ రావు మీడియాతో మాట్లాడుతూ.. సామాన్య కార్యకర్త స్థాయి నుంచి అధ్యక్షుడి వరకు రావడం

మిగతావి 2లో

## కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేస్తాం

- అద్దె బస్సులు అందించిన మహిళా సంఘాలకు చెక్కులు
- ఇందిరా మహిళా శక్తి సంబరాల్లో భట్టి



**హైదరాబాద్,జులై 5ప్రజావినికిడి** :అవకాశం ఉన్న ప్రతిచోట మహిళలకు ఆర్థిక భరోసా కల్పిస్తామని తెలంగాణ డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క అన్నారు. తమ ప్రభుత్వం మహిళా సంఘాలకు అండగా ఉంటుందని చెప్పారు. ప్రజాభవన్‌లో ఇందిరా మహిళా శక్తి సంబరాలు నిర్వహి ంచారు. ఆర్టీసీకి అద్దె బస్సులు అందించిన మహిళా సంఘాలకు చెక్కులు పంపిణీ చేశారు. తొలి నెల అద్దె కింద రూ. 1.49 కోట్లు- ఆయా సంఘాలకు.. మంత్రులు భట్టి విక్రమార్క, పొన్నం ప్రభాకర్, సీతక్క అందించారు. భట్టి విక్రమార్క మాట్లాడుతూ.. మహిళలు వ్యాపార వేత్తలుగా రాణించేందుకు ప్రోత్సహిస్తున్నామన్నారు. కోటి మంది మహి ళలను కోటీశ్వరులను చేయాలనే

మిగతావి 2లో



## ఆస్పత్రి నుంచి కెసిఆర్ డిశ్చార్జ్

## మంత్రి సీతక్కకు వచ్చిన మావోల లేఖ ఫేక్





## శ్రీకృష్ణనగర్ బస్తీలో మురుగునీరు పారకం

- మున్సిపల్ అధికారుల తీరుపై కేంద్రమంత్రి ఆగ్రహం

**హైదరాబాద్,జులై 5ప్రజావినికిడి** కాలనీల్లో మురుగునీరు ప్రవహిస్తున్నా చర్యలు తీసుకోరా అంటూ.. మున్సిపల్ అధికారులపై కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. మీ ఇంటిముందు ఇలా ఉంటే ఎలా ఉంటుందో

మిగతావి 2లో

## వ్యవసాయంపై ఎక్కడ చర్చ పెట్టినా

# సిద్ధమే...

- సోమాజిగూడ ప్రెస్‌క్లబ్‌లో ఈనెల 8న సిద్ధంగా ఉంటా
- ఎవరు రైతులకు మేలు చేశారో...చేయలేదో తేలుస్తాం
- ఈ చర్చకు కేసిఆర్ అవసరం లేదు...నేను చాలు
- మీడియా సమావేశంలో రేవంత్‌కు కెటిఆర్ సవాల్



## స్టాంప్ సవరణ చట్టం కోసం

# కసరత్తు

- అసెంబ్లీలో సవరణకు నిర్ణయం
- అధికారులతో సమీక్షలో మంత్రి పొంగులేటి



**హైదరాబాద్,జులై 5ప్రజావినికిడి** :రేవంత్ రెడ్డి నేతృత్వంలోని ఇందిరమ్మ ప్రభుత్వ ఆలోచనలకు అనుగుణంగా సాధారణ ప్రజలకు నష్టం కలిగించ కుండా వ్యాపార ఒప్పందాలపై పారదర్శకత ఉండేలా స్టాంప్ విధానాన్ని అమలు చేయాలను కుంటున్నట్లు మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి అన్నారు. ఇందుకు అనుగుణంగా తెలంగాణ సవరణ బిల్లు-2025ను తీసుకురావాలని నిర్ణయిం చినట్లు పొంగులేటి శ్రీనివాసరెడ్డి

మిగతావి 2లో

ప్రజా వినికిడి
మా అక్షరం-మీ ఆయుధం
తెలుగు దినపత్రిక



## ట్రంప్ సుంకాలకు తలొగ్గుతారు చూడండి

(మొదటి పేజీ తరువాయి)

ఒప్పందంపై కేంద్ర మంత్రి పీయూష్ గోయల్ గుండెలు బాదుకోవడం తప్ప చేసేదేమీ ఉండదని రాహుల్ పేర్కొన్నారు. మూడు నెలల క్రితం భారత్‌పై 26 శాతం సుంకాలు విధిస్తున్నట్లు- అమెరికా అధ్యక్షుడు ట్రంప్ ప్రకటించిన విషయం తెలిసిందే. 90 రోజుల విరామం తర్వాత అది అమల్లోకి రాకుండా ఉండేందుకు వాణిజ్య ఒప్పందం చేసుకోవడానికి భారత్ ప్రయత్నిస్తోంది. ఈ నేపథ్యంలో కాంగ్రెస్ అగ్రనేత కీలక వ్యాఖ్యలు చేశారు. అమెరికా పరస్పర సుంకాల సస్పెన్షన్ జులై 9న ముగియనున్నందున, ఆ గడువుకు ముందే చర్చలు పూర్తి చేయాలని ఇరుదేశాలు భావిస్తున్నాయి. ఈ నేపథ్యంలో శుక్రవారం కేంద్ర వాణిజ్యశాఖ మంత్రి పీయూష్ గోయల్ మాట్లాడుతూ.. అంతర్జాతీయ వాణిజ్య ఒప్పందాల విషయంలో భారత్ పటిష్ఠ విధానాలను కలిగిఉందని స్పష్టం చేశారు. ఈ నేపథ్యంలో కేంద్ర ప్రభుత్వంపై కాంగ్రెస్ విమర్శలు గుప్పించింది. సమయం దాటిపోతున్నా ప్రధాని మోదీ సుంకాల తగ్గింపునకు అగ్రరాజ్యంతో ఎటువంటి చర్చలు జరపట్లేదని ఆ పార్టీ అగ్రనేత రాహుల్ గాంధీ ఆగ్రహం వ్యక్తం చేశారు. మోదీ ఇలాగే నిశ్శబ్దంగా ఉండి చివరికి ట్రంప్ విధించిన సుంకాలకు తలొగ్గడం తప్ప వేరే దారి ఉండదని వ్యాఖ్యానించారు.

## ఆస్పత్రి నుంచి కెసిఆర్ డిశ్చార్జ్



**హైదరాబాద్,జులై 5ప్రజావినికిడి :**మాజీ ముఖ్యమంత్రి, భారత రాష్ట్ర సమితి అధినేత కేసీఆర్ సోమాజిగూడ యశోద ఆసుపత్రి నుంచి డిశ్చార్జి అయ్యారు. సాధారణ ఆరోగ్య పరీక్షల్లో భాగంగా ఆయన గురువారం ఆసుపత్రిలో చేరారు. బ్లడ్ షుగర్, సోడియం స్థాయులు మానిటర్ చేయడానికి ఆసుపత్రిలో చేరాల్సిందిగా వైద్యులు సూచించారు. దీంతో ఆయన రెండు రోజులు అక్కడే ఉండి చికిత్స పొందారు. ప్రస్తుతం కేసీఆర్ ఆరోగ్య పరిస్థితి మెరుగుపడటంతో శనివారం ఉదయం ఆసుపత్రి నుంచి డిశ్చార్జి అయి నందినగర్‌లోని నివాసానికి వెళ్లారు.

## మంత్రి సీతక్కకు వచ్చిన మావోల లేఖ ఫేక్



**హైదరాబాద్,జులై 5ప్రజావినికిడి** ఎంత్రి సీతక్కకు వార్నింగ్ ఇస్తూ వారం క్రితం మావోయిస్టులు విడుదల చేసిన లేఖ ఫేక్ అని తేలింది. ఇలాంటి లేఖ ఏదీ తాము రాయలేదని ఇప్పుడు మావో అధికార ప్రతినిధి పేరుతో ఓ లేఖ విడుదలయ్యింది. ఆ లేఖ మేం రాయలేదంటూ మరో లేఖ విడుదల చేయడంతో ఫేక లేఖ ఎవరిదన్నది ఇప్పుడు బయటపడాల్సి ఉంది. మంత్రిను హెచ్చరిస్తూ మావోయిస్టులు రిలీజ్ చేసిన లేఖపై మావోయిస్టు పార్టీ తెలంగాణ రాష్ట్ర అధికార ప్రతినిధి జగన్ క్లారిటీ- ఇచ్చారు. ఈ మేరకు ఒక అధికారిక పత్రికా ప్రకటన విడుదల చేశారు. భారత కమ్యూనిస్టు పార్టీ (మావోయిస్టు) తెలంగాణ రాష్ట్ర కమిటీ- పేరుతో 26.06.2025న మంత్రి సీతక్కపై వచ్చిన తాము రాయలేదని.. మా పార్టీకీ, ఆ లేఖకు ఎలాంటి సంబంధం లేదని తాజా లేఖలో స్పష్టం చేశారు. మావోయిస్టు రాష్ట్ర కార్య దర్శి బడే చొక్కారావ్ అలియాస్ లొంగుబాటులో వాస్తవం లేదని తెలిపారు.

## కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేస్తాం

(మొదటి పేజీ తరువాయి)

లక్ష్యంతో ముందుకెళ్తున్నట్లు చెప్పారు. ఐదేళ్లలో వారికి రూ.లక్ష కోట్ల రుణాలు ఇవ్వాలనేది లక్ష్యమన్నారు. ఈ నెల 8న అన్ని మండలాల్లో ప్రభుత్వ కార్యక్రమాలపై చర్చించాలి. మహిళలకు ప్రభుత్వం కల్పిస్తున్న లబ్ధి గురించి చర్చించాలి. గ్రామాలు, మండలాల్లో మహిళా సమాఖ్య సమావేశాలు ఏర్పాటు- చేయాలి. 10 నుంచి 16 వరకు అసెంబ్లీ నియోజకవర్గాల్లో సమావేశాలు ఉంటాయి. వడ్డీ లేని రుణాల నగదును చెక్కుల రూపంలో అందిస్తాం. ప్రభుత్వం అందిస్తున్న ఆర్థిక సాయంపై ప్రజలకు వివరించాలని భట్టి విక్రమార్క తెలిపారు.

## శ్రీకృష్ణనగర్ బస్తీలో మురుగునీరు పారకం

(మొదటి పేజీ తరువాయి)

ఊహించారా అని అన్నారు. హైదరాబాద్ జూబ్లీహిల్స్‌లోని శ్రీకృష్ణనగర్ బస్తీలో శనివారం కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి పర్యటించారు. స్థానిక కమ్యూనిటీ- హాల్ సీ బ్లాక్‌లో ఇళ్ల ముందు పెద్ద ఎత్తున మురుగునీరు పారుతుం డటంతో తీవ్ర అసహనానికి గురయ్యారు. గత కొన్ని రోజులుగా ఇదే పరిస్థితి కొనసాగుతోందని స్థానికులు కిషన్‌రెడ్డి ఎదుట వాపోయారు. అధికారుల దృష్టికి తీసుకెళ్లినా పట్టించుకోవడం లేదని ఫిర్యాదు చేశారు. తీవ్ర ఆగ్రహం చెందిన ఆయన.. జీహెచ్‌ఎంసీ కమిషనర్‌తో ఫోన్లో మాట్లాడారు. వెంటనే మురుగు సమస్యను పరిష్కరించాలని ఆదేశించారు. 'మీ ఇంటి ముందు ఇలా మురు గు ఉంటే ఒక్క నిమిషమైనా ఉండగలరా?' అని తీవ్రంగా మందలించారు.

## చిన్నారులపై లైంగిక దాడి కేసుల్లో కఠిన శిక్షలు

(మొదటి పేజీ తరువాయి)

నేరాలను నియంత్రించడమే కాకుండా బాల బాధితులకు చట్టపరమైన అన్ని రకాల రక్షణ కల్పించాల్సి ఉంది. లైంగిక వేధింపుల నుంచి అన్ని రకాలుగా రక్షణ కల్పించాల్సిన అవసరం ఉందన్నారు. మా ప్రభుత్వం పిల్లలు, మహిళల రక్షణకు అత్యంత ప్రాధాన్యత ఇస్తుంది. బాలికల సంరక్షణ కోసం తెలంగాణ భరోసా ప్రాజెక్టును తీసుకొచ్చిందన్నారు. అనుసంధానంగా 29 కేంద్రాలు పనిచేస్తున్నాయి. ఈ కేంద్రాల ద్వారా పోలీసు సహాయమే కాకుండా న్యాయ పరమైన సహాయం, వైద్య సహాయం, కౌన్సెలింగ్ వంటి సేవలను అందిస్తున్నాయి. హైదరాబాద్ కేంద్రంగా పనిచేస్తున్న భరోసా కేంద్రం ద్వారా చైల్డ్ ఫ్రెండ్లీ కోర్టులను ప్రారంభించిన మొదటి రాష్ట్రంగా తెలంగాణ నిలిచింది. కేసులను వేగవంతంగా పరిష్కరించడమే కాకుండా పిల్లలకు సంపూర్ణ రక్షణ, వారిలో విశ్వాసం, అభివృద్ధికి అవసరమైన చర్యలు తీసుకోవడం ఈ కేంద్రాల లక్ష్యం అని వివరించారు. పోక్సో చట్టం, జ్యువెనైల్ చట్టాలు మన ప్రగతిశీల సాధనాలుగా పనిచేస్తున్నాయి. అయితే ఆచరణలో కొన్ని సమస్యలు ఎదురవుతున్నాయి. ఆ చట్టాలు బాధితులకు ఎలాంటి హాని కలిగించకుండా, వారి భవిష్యత్తుకు రక్షణగా సంపూర్ణ సహాయకారిగా ఉండాలి. సోషల్ మీడియా ద్వారా పిల్లలపై జరిగే దురాగతాలు, దుర్వినియోగం చేస్తున్న వారి పట్ల ఎలాంటి కరుణ చూపకుండా దోషుల విషయంలో కఠినంగా వ్యవహరించాలి. ఇందుకు అవసరమైన చర్యలు తీసుకోవడానికి తెలంగాణ ప్రభుత్వం సిద్ధంగా ఉంది. న్యాయం కేవలం కోర్టుల్లోనే కాకుండా ప్రతి దశలోనూ రక్షణ ఉండాలి. పోలీస్ స్టేషన్, బాలల సంక్షేమ కేంద్రాలతో అన్ని ప్రక్రియల ద్వారా పిల్లలకు న్యాయం దక్కాలి. రక్షణ కల్పించాలని సిఎం అన్నారు. గౌరవ న్యాయమూర్తులు, పోలీసు అధికారులు బాలల సంక్షేమ కమిటీ-లు, ఇతర అభివృద్ధి భాగస్వామ్య సభ్యులందరికీ... విజ్ఞప్తి చేస్తున్నాను. ఇలాంటి విషయాల్లో అందరం కలిసికట్టు-గా ముందుకు సాగుదాం. న్యాయమంటే కేవలం శిక్షలు విధించడం వరకే కాదు. బాధితుల జీవితానికి భరోసా కల్పించాలి. వారికి అవసరమైన రక్షణ, సమాజంలో తగిన గౌరవం కల్పించేలా చర్యలు తీసుకుని వారి బాల్యాన్ని తిరిగి పొందేలా చర్యలు ఉండాలని అన్నారు.

## ఎన్‌డిఏకు జాతి ప్రయోజనాలే ముఖ్యం

(మొదటి పేజీ తరువాయి)

బలహీనంగా మారిన దేశాన్ని బలమైన, అభివృద్ధి చెందిన దేశంగా మార్చేందుకు ప్రధాని నరేంద్ర మోదీ కృషి చేస్తున్నారన్నని తెలిపారు. ఈ మేరకు కాంగ్రెస్ పార్టీపై గోయల్ తీవ్ర విమర్శలు చేశారు. కాంగ్రెస్ హయాంలో ఆ పార్టీ నేతలు జాతీయ ప్రయోజనాలకు వ్యతిరేకమైన ఇతర దేశాలతో ఒప్పందాలు చేసుకున్నారని వ్యాఖ్యానించారు. భారత్‌కు ప్రపంచంలోని ఏ దేశంతో అయినా పోటీ- పడగలిగే సామర్థం ఉందని తాము విశ్వాసిస్తున్నామన్నారు. ప్రజల ప్రయోజనాలకు అనుగుణంగా ఉంటే మాత్రమే ఏ దేశంతో అయినా వాణిజ్య ఒప్పందాలు చేసుకోవడానికి భారత్ సంసిద్ధతను వ్యక్తం చేస్తుందని గోయల్ అన్నారు. అలా కానీ పక్షంలో ఎట్టిపరిస్థితుల్లోనే ప్రపంచ దేశాలతో వాణిజ్య సంబంధాలను ఏర్పరుచుకోమని స్పష్టం చేశారు. మోదీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత భారత్.. మారిషస్, యునైటె-డ్ అరబ్ ఎమిరేట్స్, ఆస్ట్రేలియా, స్విట్జర్లాండ్, నార్వే, యూకే వంటి దేశాలతో స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందాలు చేసుకుందని గోయల్ వెల్లడించారు. ప్రస్తుతం ఈయూ దేశాల కూటమి, అమెరికా, ఒమన్, పెరూ, చిలీ సహా ఇతర అభివృద్ధి చెందిన దేశాలతోనూ వాణిజ్య సంబంధాలు కొనసాగిస్తోందని అన్నారు. అమెరికా అధ్యక్షుడు ట్రంప్ భారత్‌పై 26 శాతం సుంకాలు విధిస్తానని ప్రకటించిన విషయం తెలిసిందే. యూఎస్ పరస్పర సుంకాల సస్పెన్షన్ జులై 9న ముగియనున్నందున, ఆ గడువుకు ముందే చర్చలు పూర్తి చేయాలని ఇరుదేశాలు భావిస్తున్నాయి. గడువు ఆధారంగా కీలకమైన వాణిజ్య ఒప్పందాలను ఖరారు చేసుకునేందుకు దేశం ఎప్పుడూ తొందరపడదని అన్నారు. రెండు వర్గాలకు లాభదాయకంగా ఉంటేనే అంగీకరిస్తుందన్నారు. అమెరికాతో కుదుర్చుకోనున్న ఒప్పందంలో భాగంగా భారత్ కొన్ని కీలక రంగాల్లో సుంకాల నుంచి అగ్రరాజ్యాన్ని సడలింపు కోరుతోంది. ఇందులో టెక్‌స్టైల్స్, రత్నాలు, ఆభరణాలు, దుస్తులు, ఎలాస్టిక్స్, రసాయనాలు, రొయ్యలు, నూనె గింజలు, ద్రాక్ష, అరటిపండ్లు వంటివి ఉన్నాయి. మరోవైపు అమెరికా కొన్ని పారిశ్రామిక వస్తువులు, ఆటోమొబైల్స్ (ముఖ్యంగా ఎలక్ట్రిక్ వాహనాలు), వైన్స్, పెట్రో కెమికల్ ఉత్పత్తులు, పాడి ఉత్పత్తులు రంగాల్లో సుంకాల సడలింపు కోరుతోంది. అయితే ఈ సడలింపులను ఆమోదిస్తే, మన దేశంలో రైతుల ప్రయోజనాలు దెబ్బతింటాయనే ఆందోళన ఉంది. ఇది రాజకీయంగా సున్నిత అంశమైనందున, వ్యవసాయ ఉత్పత్తులపై సుంకం మినహాయింపులకు భారత్ ససేమిరా అంటోంది. వాణిజ్య చర్చల నిమిత్తం ఇటీవల అమెరికా వెళ్లిన భారత బృందం తిరిగి వచ్చింది. దీంతో అమెరికా-భారత్ మధ్య ఈనెల 9లోగా మధ్యంతర వాణిజ్య ఒప్పందం కుదిరే అవకాశం ఉన్నట్లు- తెలుస్తోంది.

## అధ్యక్ష బాధ్యతలు స్వీకరించిన రామచంద్రరావు

(మొదటి పేజీ తరువాయి)

బీజేపీలోనే సాధ్యమని.. ఇందుకు తన ఎన్నికే నిదర్శనమన్నారు. రాష్ట్రంలో బీజేపీ బలోపేతానికి స్పష్టమైన కార్యచరణతో ముందుకెళ్తామని చెప్పారు. రాష్ట్రంలో బీజేపీకి ఒక అవకాశం ఇవ్వాలని ప్రజలను కోరుతామన్నారు. మోసపూరిత హామీలతో కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిందని విమర్శించారు. కాంగ్రెస్ చేసిన రైతు రుణమాఫీ పూర్తి స్థాయిలో జరగలేదని ఆరోపించారు. రాష్ట్ర ఆర్థిక పరిస్థితి బాగోలేదని తెలిసి ఇష్టమొచ్చినట్లు హామీలు ఎందుకు ఇచ్చారని ప్రశ్నించారు. కాంగ్రెస్ ప్రభుత్వానికి రైతులు ఉసురు తగులుతుందన్నారు. స్థానిక సంస్థల ఎన్నికల కోసమే రైతు భరోసా ఇచ్చారని ఆరోపించారు. రాష్ట్రంలో యూరియా కొరతపై దుష్ప్రచారం చేస్తున్నారని ఫైర్ అయ్యారు. ఈ అంశంలో రాష్ట్ర ప్రభుత్వం రైతులను తప్పుదోవ పట్టిస్తుందని మండిపడ్డారు. కేంద్రం ఇచ్చిన యూరియాను రాష్ట్ర పాలకులు తినేశారా అని ఆరోపించారు. మోడీ, బీజేపీని తిట్టడమే కాంగ్రెస్ సామాజిన న్యాయ సభ ఉద్దేశమా అని ప్రశ్నించారు. కార్యక్రమంలో కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి, ఎంపీ డీకే అరుణ, పలువురు సీనియర్ నేతలు పాల్గొన్నారు. అంతకుముందు తన నివాసం నుంచి ర్యాలీగా వచ్చిన రామచందర్‌రావు ఉస్మానియా వర్సిటీలోని సరస్వతీ దేవాలయంలో, చార్మినార్ భాగ్యలక్ష్మి అమ్మవారి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం మీడియాతో మాట్లాడుతూ బీజేపీ విధానాలు నచ్చనివారు పార్టీని వీడినా నష్టం లేదంటూ వ్యాఖ్యానించారు. బీజేపీ విధానాలు, నిర్ణయాలు నచ్చక ఎవరు పార్టీని వీడినా నష్టం లేదని రామచంద్రావు అన్నారు. పార్టీని నమ్ముకున్నవారిని బీజేపీ ఎప్పుడూ మోసం చేయదని, అందుకు తానే ఉదాహరణ అని చెప్పారు. పార్టీ అభివృద్ధికి పని చేసిన వారందరికీ అవకాశాలు వస్తాయన్నారు. కాంగ్రెస్ పార్టీ దోపిడీకి తెలంగాణ అక్షయ పాత్రగా మారిందని బిజెపి తెలంగాణ అధ్యక్షుడు ఎన్.రాంచందర్ రావు ఆరోపించారు. కర్ణాటక, హిమాచల్ ప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాలు కాంగ్రెస్ పార్టీ దోపిడీకి అక్షయపాత్రలుగా మారాయని వ్యాఖ్యానించారు. ఏడాదిన్నర కాంగ్రెస్ ప్రభుత్వ పాలనలో ఒక్క హామీని కూడా సమర్థంగా అమలు చేయలేకపోందని, ప్రజలకు ఏం సమాధానం చెబుతుందని ఆయన నిలదీశారు. కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో నిర్వహించిన సభ సందర్భంగా రామచంద్రరావు స్పందిస్తూ శుక్రవారం ఒక ప్రకటన విడుదల చేశారు. తెలంగాణలో 6 గ్యారంటీ-లు, 13 హామీలు అంటూ భారీగా హడావుడి చేసిన కాంగ్రెస్ ప్రభుత్వం ఇప్పటివరకు ఏ హామీని పూర్తిస్థాయిలో అమలు చేయలేకపోయిందని అన్నారు. కులగణన పేరిట బీసీలకు అన్యాయం చేసి, ముస్లింలను బీసీ కోటాలో చేర్చడమే కాంగ్రెస్ సామాజిక న్యాయమా అని ఆయన ప్రశ్నించారు. తెలంగాణ ప్రజలు మళ్లీ మోసపోరని అన్నారు. కాంగ్రెస్ పార్టీ 70 ఏళ్ల పాలనలో వెనుకబడిన వర్గాల వారిని ఎన్నడూ ప్రధానమంత్రి గాని ముఖ్యమంత్రిగా చేయలేద ని విమర్శించారు.

## వ్యవసాయంపై ఎక్కడ చర్చ పెట్టినా సిద్ధమే...

- సోమాజిగూడ ప్రెస్‌క్లబ్‌లో ఈనెల 8న సిద్ధంగా ఉంటా
- ఎవరు రైతులకు మేలు చేశారో...చేయలేదో తేలుస్తాం
- ఈ చర్చకు కేసిఆర్ అవసరం లేదు...నేను చాలు
- మీడియా సమావేశంలో రేవంత్‌కు కెటిఆర్ సవాల్



**హైదరాబాద్,జులై 5ప్రజావినికిడి :** వ్యవసాయంపై ఎక్కడ చర్చ పెట్టినా రావడానికి సిద్ధమని బిఆర్ఎస్ కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ స్పష్టం చేశారు. తెలంగాణ భవన్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో పార్టీ నేతలతో కలిసి ఆయన మాట్లాడారు. సోమాజిగూడ ప్రెస్‌క్లబ్‌లో ఈనెల 8న సిద్ధంగా ఉంటానని, సీఎం రేవంత్‌రెడ్డి చర్చకు రావాలన్నారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పాలనపై కేటీఆర్ ధ్వజమెత్తారు. రైతుల బాగుపై కాంగ్రెస్ పార్టీ నేతల మాటలు.. దయ్యాలు వేదాలు వల్లించినట్టుగా ఉందని ఎద్దేవా చేశారు. ఇందిరమ్మ రాజ్యం అంటే ఎరువులు, విత్తనాల కోసం రైతులు క్యూలైన్లలో చెప్పులు పెట్టడమేనా అని ప్రశ్నించారు. కొత్త రాష్ట్రాన్ని కేంద్రం ఇబ్బందులు పెట్టినా కేసీఆర్ నిలబడ్డారని గుర్తు చేశారు. తెలంగాణను కోటి ఎకరాల మాగాణిగా మార్చిన ఘనత కేసీఆర్‌దేనని అన్నారు. నీటికి పల్లం ఎలా తెలుసో తెలంగాణ కు నీరు ఎవరు తీసుకు వచ్చారో అందరికి తెలుసు.. తెలంగాణ లో ఏ రైతును, ఎద్దును అడిగినా వ్యవసాయం పండుగ ఎవరు చేశారో చెప్తారు.. సీఎం నిన్న రంకెలు వేశాడు.. ఆయన సభ పెట్టాడంటే బూతులతోనే మాట్లాడతాడు.. మా పార్టీ తరుపున మీ సవాలు స్వీకరిస్తున్నాం.. ఎక్కడ చర్చ పెట్టినా వస్తాం.. మీకు కేసీఆర్ అవసరం లేదు.. మేము చాలు.. 72 గంటలు ఇస్తున్నాం.. మీరు ప్రిపేర్ అయి రండి.. సీఎంకు బేసిన్ లు తెలియదు బెండకాయలు తెలియదు.. సమైక్య రాష్ట్రంలో నీళ్లు ఇవ్వలేదు కాబట్టే తెలంగాణ ఉద్యమం పుట్టింది..సీఎం రేవంత్ రెడ్డి హయాంలో నీళ్లు ఆంధ్రకు, నిధులు ఢిల్లీకి, నియామకాలు ఆయన అనునాయులకు వచ్చాయని అంటూ విమర్శలు గుప్పించారు. ఇందిరమ్మ రాజ్యం గొప్పతనం తెలియాలి అంటే బట్టలు విప్పి కొడతాం అన్నారు.. బనకచర్ల ద్వారా మీ గురువు చంద్రబాబు తీసుకెళ్తుంటే మీ తీరు తెలంగాణ సమాజం చూస్తూనే ఉంది. బురద జల్లి తప్పించుకునే అలవాటు సీఎం కి ఉంది.. 8 వ తారీఖు 11 గంటలకు సోమజిగూడా ప్రెస్ క్లబ్ కు మేము వస్తాము.. మీరు రండి మీడియా ముందే చర్చిద్దాం.. కేసీఆర్ ప్రభుత్వం నాట్లు వచ్చినప్పుడు రైతు బంధు ఇచ్చేది... ఓట్లు వచ్చేముందు రైతు భరోసా ఇస్తుంది కాంగ్రెస్.. ఇప్పటి వరకు రైతులకు ఎకరానికి 19 వేలు ఎగ్గొట్టారు. అన్నదాతకు సున్నం పెట్టింది కాంగ్రెస్ ప్రభుత్వం.. మందికి పుట్టిన బిడ్డలు నా బిడ్డలు అనడానికి సిగ్గు లేదా.. మేము ఇచ్చిన ఉద్యోగాలు మీరు ఇచ్చినట్లు- చెప్పుకుంటున్నారు.. అశోక్ నగర్ లో చర్చకు వస్తావా.. ఈ మూడు రోజులు మీకు టైం ఇస్తున్నాం.. అప్పటివరకు మీరు చెప్పకుంటే.. 8వ తేదీన మేము సోమజిగూడా ప్రెస్‌క్లబ్ లో సిద్ధం గా ఉంటాం.. మీలాగా మందబలంతో కాకుండా 10,15 మందితో వస్తాం.. ఈయన ఇచ్చే డబ్బులతో ఢిల్లీ టకీ టకీ అని మోగుతున్నాయి.. కాంగ్రెస్ ఎమ్మెల్యే చెప్పినట్లు- చంద్రబాబు కోవర్ట్ రేవంత్ రెడ్డినే.. ఆ ఎమ్మెల్యే చాలా కరెక్టు గా చెప్పాడు.. అలా చెప్పిన ఎమ్మెల్యేను అభినందిస్తున్నాను అని కేటీఆర్ తెలిపారు.

## స్టాంప్ సవరణ చట్టం కోసం కసరత్తు

(మొదటి పేజీ తరువాయి)

తెలిపారు. వచ్చే అసెంబ్లీ సమావేశాల్లో ఈ బిల్లును తీసుకువచ్చేలా కార్యాచరణ రూపొందిస్తున్నామని వెల్లడించారు. ఈ సవరణ బిల్లుపై శనివారం నాడు డాక్టర్ బి. ఆర్.అంబేద్కర్ సచివాలయంలో ముఖ్యమంత్రి కార్యాలయ ముఖ్య కార్యదర్శి వి.శేషాద్రి, రెవెన్యూ శాఖ కార్యదర్శి డి. ఎస్.లోకేష్ కుమార్, న్యాయ వ్యవహారాల కార్యదర్శి రెండ్ల తిరుపతి, స్టాంప్స్, రిజిస్ట్రేషన్ ప్రత్యేక కార్యదర్శి రాజీవ్ గాంధీ హనుమంతు, ముఖ్యమంత్రి కార్యాలయ ఒఎస్డి వేముల శ్రీనివాస్ తదితరులతో సమావేశం నిర్వహించారు. భారతీయ స్టాంపు చట్టం 1899 ప్రకారం, తెలంగాణ పరిధిలో నాలుగు సెక్షన్లను మరియు 26 ఆర్టికల్స్ ను సవరించుట కొరకు 2021 సంవత్సరంలో శాసనసభలో సవరణ బిల్లును ఆమోదించి కేంద్రప్రభుత్వం ఆమోదం కొరకు పంపడం జరిగిందని అయితే ఈ బిల్లుపై కేంద్రం వ్యక్తం చేసిన అభ్యంతరాలకు సమాధానం ఇచ్చినప్పటికీ 2023 జనవరిలో భారత ప్రభుత్వం ఈ సవరణ బిల్లును రాష్ట్ర ప్రభుత్వానికి తిరిగి పంపించడం జరిగిందని ఈ సందర్భంగా అధికారులు మంత్రి దృష్టికి తీసుకవచ్చారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ 2021లో ప్రవేశపెట్టిన సవరణ బిల్లును



ఉపసంహరించుకొని ప్రస్తుత కాలానికి అనుగుణంగా 2025 సవరణ బిల్లును తీసుకురావాలని నిర్ణ యించినట్లు- వెల్లడించారు. సామాన్య ప్రజలను దృష్టిలో పెట్టుకుని, నిబంధనలు కట్టుదిట్టమైన రూపంలోకి తీసుకురావడం కొత్త ఒప్పందాలకు చట్టబద్ధత కల్పించడం లక్ష్యంగా బిల్లును రూపొందించాలని అలాగే పాత చట్టంలో లేనివాటిని కొత్త చట్టం పరిధిలోకి తీసుకురావాలని అధికారులకు సూచించారు. వచ్చే శాసనసభ సమావేశాల్లో ఈ సవరణ బిల్లును ప్రవేశపెట్టాలని సూచించారు. సామాన్య మధ్యతరగతి ప్రజానీకంపై ఎలాంటి భారం పడకుండా ప్రస్తుత మార్కెట్ విలువలకు అనుగుణంగా భూముల ధరలను సవరించాలని ఇందుకు అవసరమైన ప్రతిపాదనలను సిద్దం చేయాలని అధికారులకు సూచించారు. ఎలాంటి విమర్శలకు తావులేకుండా శాస్త్రీయ పద్ధతిలో భూముల ధరల సవరణ జరగాలన్నారు. ఏఏ ప్రాంతాల్లో ఎక్కువ వ్యత్యాసం ఉంది అక్కడ హేతబద్దంగా ఎంత శాతం పెంచేందుకు అవకాశం ఉంది తదితర అంశాలపై లోతైన అధ్యయనం చేయాలని సూచించారు.రాష్ట్ర ప్రభుత్వం మహిళా భ్యుదయం కోసం ఎన్నో చర్యలు చేపడు తోందని దీనిలో భాగంగా మహిళలకు స్టాంప్ డ్యూటీ- తగ్గించాలన్న ఆలోచన చేస్తున్నామని అలాగే కొత్త, పాత అపార్ట్‌మెంట్ లకు స్టాంప్ డ్యూటీ- ఒకే విధంగా ఉందని పాత అపార్ట్ మెంట్‌లకు రిజిస్ట్రేషన్ తేదీలను పరిగణనలోకి తీసుకొని స్టాంప్ డ్యూటీ- తగ్గించాలన్న ఆలోచన చేస్తున్నామని ఈ రెండు అంశాలపై గౌరవ ముఖ్యమంత్రితో చర్చించి విధివిధానాలపై తుది నిర్ణయం తీసుకుంటామన్నారు.

ప్రజా వినికిడి
మా అక్షరం-మీ ఆయుధం తెలుగు దినపత్రిక
ఆదివారం 6 జులై 2025

## ఏనుగుల శ్రీనివాస్ రెడ్డికి జన్మదిన శుభాకాంక్షలు..

### కోలన్ శ్రీనివాస్ రెడ్డి..



**ప్రజావినికిడి,(కుత్బుల్లాపూర్):** నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధి యువజన నాయకుడు ఏనుగుల శ్రీకాంత్ రెడ్డి జన్మదిన సందర్భంగా కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కొలన్ శ్రీనివాస్ రెడ్డి శాలువాతో సత్కరించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.

## బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ని కలిసిన కుత్బుల్లాపూర్ నియోజకవర్గ బీఆర్ఎస్ నేత శంభీపూర్ క్రిష్ణ..



**ప్రజావినికిడి,(కుత్బుల్లాపూర్):** ఉదయం మీడియా సమావేశంకు తెలంగాణ భవన్ చేరుకున్న బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ని మర్యాదపూర్వకంగా కలిసిన కుత్బుల్లాపూర్ నియోజకవర్గ బీఆర్ఎస్ నేత శంభీపూర్ క్రిష్ణ..

## జులై9న దేశవ్యాప్త సార్వత్రిక సమ్మె...

### షాపూర్ నగర్ కార్యాలయంలో సమ్మె పోస్టర్ ఆవిష్కరణ..



**ప్రజావినికిడి,(కుత్బుల్లాపూర్):** జూలై 9వ తారీఖున దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెకు.డివైఎఫ్ఐ ఐద్వా సంఘాల మద్దతు జులై 9వ తారీకు జరిగే దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెకు భారతప్రజాతంత్ర యువజన సమాఖ్య డివైఎఫ్ఐ అఖిల భారత ప్రజాతంత్ర మహిళా సంఘం ఐద్వా కుత్బుల్లాపూర్ మండల కమిటీలు సమ్మెకు పూర్తిగా మద్దతు ప్రకటిస్తు షాపూర్ నగర్ కార్యాలయంలో సమ్మె పోస్టర్ను విడుదల చేయడం జరిగింది ఈ సందర్భంగా డివైఎఫ్ఐ మాజీ జిల్లా ఉపాధ్యక్షులు పసుల అంజయ్య కుత్బుల్లాపూర్ మండల అధ్యక్షులు ఆది నాగరాజు ఐద్వా కుత్బుల్లాపూర్ మండల అధ్యక్షురాలు రావుల స్వాతి మాట్లాడుతూ యువతీ యువకులు మహిళలు నిరుద్యోగులు అందరూ సమ్మెలో పాల్గొని సమ్మెను జయప్రదం చేయాలని కేంద్రంలో బీజేపీ ప్రభుత్వం కార్మిక వ్యతిరేక విధానాలను ప్రతిఘటించాలని పెట్టుబడిదారీ ప్రయోజనాల కోసం తీసుకొచ్చిన నాలుగు లేబర్ కోడ్స్ రద్దు చేయాలని జులై 9న సార్వత్రిక సమ్మెను మన ప్రాంతంలో కూడా జయప్రదం చేయాలని అన్నారు కనీస వేతనం 26 వేలు అమలు చేయాలని 8 గంటల పని విధానం ఉండాలని అసంఘటిత రంగంలో పనిచేసే కార్మికులకు పెన్షన్ సౌకర్యం కల్పించాలని ప్రభుత్వ రంగాన్ని కాపాడుకోవాలని కార్మిక వర్గం పోరాటాల ద్వారా సాధించుకున్న 29 కార్మిక చట్టాల రద్దు వెనక్కి తీసుకోవాలని అన్నారు.ఈ కార్యక్రమంలో కుత్బుల్లాపూర్ మండల డివైఎఫ్ఐ ప్రధాన కార్యదర్శి ఎండి భాష యువజన సంఘం నాయకులు సాయికుమార్ బీరయ్య తదితరులు పాల్గొన్నారు.

## దేవాలయం అభివృద్ధి కోసం విరాళం అందించిన దాస రమేష్,శివ శంకర్ గౌడ్

### మాజీ ఎమ్మెల్యే బక్కని నర్సిములుకు అందచేత..



ప్రజావినికిడి,(షాద్ నగర్):శ్రీ లక్ష్మి వెనకటేశ్వర స్వామి దేవాలయ అభివృద్ధి కోసం తన వంతు విరాళంగా ఆలయ అభివృద్ధి నిమిత్తం తమ వంతు విరాలంగా షాద్ నగర్ పట్టణానికి చెందిన యువకులు శివ శంకర్ గౌడ్,దాస రమేష్ లు రూ 42000 రూపాయలు నగదు ను మాజీ ఎమ్మెల్యే బక్కని నర్సిములు కు అందచేసినారు.ఈ కార్యక్రమం లో ఏశ్వంత్ గౌడ్,వినోద్ ఒగ్గు కిషోర్,లాస్కర్ సందిర్ రచమాల్ల కృష్ణయ్య భూపాల్, గంధం ఆనంద్, పూజారి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులు ఏఐ, రోబోటిక్స్ వంటి సాంకేతిక పరిజ్ఞానాన్ని పెంపొందించుకోవాలి..

### చైతన్య విద్యానికేతన్ పాఠశాలలో రోబోటిక్,ఏఐ ల్యాబ్ ప్రారంభం.

### చైతన్య విద్యాసంస్థల చైర్మన్ కరస్పాండెంట్ శివరాత్రి యాదగిరికి అభినందనలు.. ఎమ్మెల్యే కేపీ వివేకానంద..





**ప్రజావినికిడి,(కుత్బుల్లాపూర్):** 126-జగద్గిరిగుట్ట డివిజన్ పరిధి భగత్ సింగ్ మార్గ్ లో గల చైతన్య విద్యానికేతన్ పాఠశాలలో నూతనంగా ఏర్పాటుచేసిన రోబోటిక్ ల్యాబ్,ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్(ఏ.ఐ.)తరగతి గదులను బిఆర్ఎస్ విప్,కుత్బుల్లాపూర్ నియోజక వర్గ ఎమ్మెల్యే కేపీ.వివేకానంద్ ప్రారంభించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ,నేటి విద్యార్థులు సాంకేతిక పరిజ్ఞానం పెంపొందించుకొని ఎదగాలని విద్యావిధానంలో వస్తున్న మార్పులక నుగుణంగా రోబోటిక్ విద్య ఎంతో అవసరమన్నారు. విద్యా వ్యవస్థలో రోజురోజుకు పెరుగుతున్న మార్పులకు అనుగుణంగాసాధారణ విద్యతోపాటు, సాంకేతిక విద్య ఎంతో అవసరమని పేర్కొన్నారు. ముందుగా కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలోని చైతన్య పాఠశాలలో రోబోటిక్,ఏఐ ల్యాబ్ ఏర్పాటు చేయడం పట్లపాఠశాలయాజమాన్యానికి అయన అభినందనలు తెలిపారు.రోబోటిక్ ద్వారా సులభతరంగా పాఠ్యాంశాలు విద్యార్థులు అర్థం చేసుకోవచ్చున్నారు.ఈ కార్యక్రమంలో మేడ్చల్ జిల్లా విద్యాధికారిణి ఐ.విజయకుమారి,కార్పొరేటర్ జగన్,ట్రస్మా రాష్ట్ర అధ్యక్షులు, చైతన్య విద్యాసంస్థల చైర్మన్,కరస్పాండెంట్ శివరాత్రి యాదగిరి, ట్రస్మా మేడ్చల్ జిల్లా అధ్యక్షులు జె.నాగరాజు, కోశాధికారి పరుశురాం గౌడ్,వివిధ ట్రస్మా కే. శ్రీనివాస్ చారి, నర్సిరెడ్డి,శ్రీకాంత్, సుశీల్ కుమార్, కాశిరెడ్డి,సుబ్రహ్మణ్యం, షోయబ్,అంజన్ రెడ్డి, విజయేందర్ రెడ్డి, ధన్ సాగర్ తో పాటు వివిధ పాటల కరస్పాండెంట్ లు,డివిజన్ అధ్యక్షులు రుద్ర అశోక్,శ్రీ వెంకటేశ్వర దేవస్థానం మాజీ చైర్మన్ వేణు యాదవ్, స్థానిక నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## భర్తను హతమార్చిన భార్య...

### మద్యం మత్తులో ఉన్న భర్త గొంతు నులిమి చంపిన భార్య రాద..



**ప్రజావినికిడి,(కుత్బుల్లాపూర్):** వేధింపులు తాళలేని భార్య భర్తను హత్య చేసి సహజ మరణంగా చిత్రీకరించేందుకు యత్నించి పోలీసులకు పట్టుబడిన సంఘటన బాచుపల్లి పోలీస్ స్టేషన్ పరిధిలో ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం మహబూబ్ నగర్ జిల్లా రామకృష్ణయ్యపల్లి గ్రామానికి చెందిన అంజిలప్ప,2014 సంవత్సరంలో రాధ అనే మహిళని వివాహం చేసుకోగా వీరికిద్దరు పిల్లలు. భార్యాభర్తలు ఇరువురు జీవనోపాధి నిమిత్తం హైదరాబాద్, ముంబైలలో కూలి పని చేస్తూ ఉండేవారు.గత కొద్ది నెలల క్రితం దంపతులు బాచుపల్లి లోని ప్రతీక్ కన్స్ట్రక్షన్స్ వారు నిర్వహిస్తున్న నిర్మాణంలో కూలీలుగా చేరారు.కాగా అంజిలప్ప నిత్యం మద్యం సేవించి అనుమానంతో భార్యను వేధిస్తూ ఉండేవాడు ఆ వేధింపులు తాళలేని రాధ,గత నెల 22వ తేదీన రాత్రి అంజిలప్ప మద్యం మత్తులో పడి ఉండగా గొంతు నిలిమి హత్య చేసింది.23వ తేదీ ఉదయం తన భర్త సహజంగానే మరణించాడని తాను పనిచేస్తున్న చోట కార్మికుల నమ్మించి అంత్యక్రియలు నిమిత్తం అంజిలప్ప స్వగ్రామానికి తరలించింది. స్వగ్రామంలో అంజిలప్ప గొంతుపై చారలు ఉండటంతో అతని సోదరుడు అనుమానంతో స్థానిక పోలీసులకు ఫిర్యాదు చేశాడు.జీరోఎఫ్ఐఆర్ నమోదు చేసుకున్న పోలీసులు శవ పరీక్ష నిర్వహించి అంజిలప్పను హత్య చేసినట్లుగా గుర్తించి ఎఫ్ఐఆర్ ను బాచుపల్లి పోలీసులకు బదిలీ చేయడం జరిగింది.బాచుపల్లి పోలీసులు రాధను అదుపులోకి తీసుకొని విచారించటంతో ఆమె తాను చేసిన నేరాన్ని అంగీకరించగా, పోలీసులు కోర్టులో అమైను హాజరు పరిచి రిమైండుకు తరలించినట్లు బాచుపల్లి సీఐ ఉపేందర్ తెలిపారు.

## పేదలకు అండగా వడ్డెర ట్రస్ట్ చైర్మన్ ఎత్తిరి అంతయ్య



**ప్రజావినికిడి, (హైదరాబాద్):** రంగారెడ్డి జిల్లా శేర్లింగంపల్లి మండలం గోపనపల్లి గ్రామం బసవతారక నగర్లో ఎస్సీ ఎస్టీ బీసీల బడుగు బలహీన వర్గాలకు స్థలాన్ని కేటాయించడం జరిగింది.ఆ స్థలాన్ని నేడు డిమోలేషన్ పేరుతో పేద ప్రజలకు భయ భ్రాంతులకు గురి చేస్తున్నారు.గతంలో కూడా ఇలాగే చేయడంతో కలెక్టర్, మానవ హక్కుల కమిషన్ నుంచి సెటస్కో ఇవ్వడం జరిగింది.దీంతో పేద ప్రజలకై వడ్డెర సంఘం తెలంగాణ గన్ను దెబ్బ వడ్డరుల ఆత్మగౌర భవన సముదాయ ట్రస్ట్ చైర్మన్ ఎత్తరి అంతయ్య,వడ్డెర సంఘం నాయకులు కలిసి వారికి మద్దతు తెలిపారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వం వారికి ఎలాంటి ఇబ్బందులు కలుగచేయకుండా తిరిగి వారి స్థలాన్ని వారికి కేటాయించాలని కోరారు.

# సరిపోదా శనివారం..

### షాద్ నగర్ ఏసిపి లక్ష్మీనారాయణ ఆధ్వర్యంలో ఆగే చల్

### ప్రతి శనివారం పోలీస్ పరేడ్ - లెఫ్ట్%ఽ% రైట్ అంటూ కదం తొక్కుతున్న పోలీసన్నలు..





**ప్రజావినికిడి,(షాద్ నగర్):**సరిపోదా శనివారం..ఇదేదో నాని సినిమాలే అనిపిస్తుంది కదూ..కానీ ఇది సినిమా కాదు పోలీసుల విధి నిర్వహణలో భాగం. ప్రతి శనివారం ఆరోగ్యమే మహాభాగ్యం నినాదంతో పోలీసులు ఈ పరేడ్ ను నిర్వహిస్తున్నారు. తాజాగా శనివారం తెల్లవారుజామున పట్టణంలో షాద్ నగర్ తో పాటు కేశంపేట, చౌదరిగుడా,కొందుర్గు మండలాల పోలీసులతో కలిసి ఈ పరేడ్ నిర్వహించారు. ప్రజలను నిత్యం కాపాడే పోలీసులు తమ ఆరోగ్యాన్ని కూడా కాపాడుకునేలా, విధినిర్వహణలో క్రమశిక్షణ దేహదారుఢ్యంతో నిత్యము ఉత్సాహంతో పని చేసేలా ఏర్పాటు చేసిన ఈ కార్యక్రమం ఆసక్తికరంగా కొనసాగుతోంది.షాద్ నగర్ అసిస్టెంట్ కమిషనర్ ఆఫ్ పోలీస్ (ఏసిపి)ఎస్ లక్ష్మీనారాయణతో సహా పట్టణ సిఐ విజయకుమార్, ఎస్సైలు రవీందర్ నాయక్,విజయ్, శరత్,సుశీల, నారాయణరెడ్డి తదితర పోలీసు స్టేషన్ల సిబ్బంది గ్రౌండ్ లో కసరత్తులు చేస్తూ కనిపించారు.మార్నింగ్ వాక్ తో పాటు పరేడ్ చేస్తూ పౌరులకు కనిపించారు.

**కొత్త ఉత్సాహంతో..**

పోలీసులు నిరంతరం కొత్త ఉత్సాహంతో ఉండాలి.చురుకుగా పనిచేయాలి.అన్న ఉద్దేశంతోనే ఈ కార్యక్రమాన్ని ప్రతి శనివారం పోలీసు శాఖ ఆధ్వర్యంలో కొనసాగిస్తున్నట్లు ఏసిపి లక్ష్మీనారాయణ తెలిపారు.ప్రజలకు నిరంతరం అందుబాటులో ఉండే పోలీసులు సంపూర్ణ ఆరోగ్యంగా ఉండాలని ఆయన సూచించారు. సీఐ విజయ్ కుమార్ మాట్లాడుతూ,ఇలాంటి కార్యక్రమాలు ప్రజలలో కూడా తమకు పోలీసులు అండగా ఉన్నారు అన్న ధైర్యాన్ని పెంచుతాయని స్పష్టం చేశారు.అందుకే క్రమం తప్పకుండా ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు.ప్రతి శనివారం ఈ పరేడ్ కొనసాగుతుందని పోలీసుల ఆరోగ్యరీత్యా అదే విధంగా క్రమశిక్షణ తదితర అంశాలు దోహదపడతాయని సిఐ విజయ్ కుమార్ ప్రభాతవార్త ప్రతినిధితో తెలిపారు.కొందుర్గు ఎస్సై రవీంద్రనాయక్ మాట్లాడుతూ, ఇలాంటి కార్యక్రమాలు పోలీసులకు ఎంతో ఉత్సాహాన్ని ఇస్తాయని, మనోధైర్యం ఏర్పడుతుందని అభిప్రాయపడ్డారు. నాలుగు మండలాల పోలీసులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. నేరస్తుల పాలిట సింహ స్వప్నాలైన పోలీసులకు అసాంఘిక శక్తుల ఆటలు కట్టించేందుకు వారంలో ఒకరోజు సరిపోదా శనివారం..

## పెండింగ్ పెన్షన్లు తక్షణమే మంజూరు చేయాలి.

### పెండింగ్ పెన్షన్లు, కార్పొరేషన్ బలోపేతం కోసం తహసీల్దార్లకు వినతిపత్రాలు

### స్థానిక సంస్థలలో ప్రాతినిత్యం కల్పించాలి.

### ఫరూక్ నగర్, కొందుర్గు,చౌదరి గూడెం మండలాలకు ఎన్పీఆర్డి విడుదలపత్రం అందజేత..



**ప్రజావినికిడి,(షాద్ నగర్):**రంగారెడ్డి జిల్లా వికలాంగుల హక్కుల జాతీయ వేదిక (ఎన్పీఆర్డీ) అధ్యక్షుడు ఆశన్న పర్యవేక్షణలో,షాద్ నగర్ నియోజకవర్గం వ్యాప్తంగా ఉన్న మండల అధికారులకు వికలాంగుల సమస్యల పరిష్కారానికి మెమొరాండంలు అందజేశారు.
ఫరూక్ నగర్ మండలం డిప్యూటీ తహసీల్దార్ ఆనంద్ కుమార్, కొందుర్గు మండలం డిప్యూటీ తహసీల్దార్ రాకేష్,చౌదర్ గూడ మండలం జూనియర్ అసిస్టెంట్ సౌందర్యకు జులై 5 న ఎన్ పి ఆర్ డి నేతల ఆధ్వర్యంలో వినతిపత్రాలను అందించారు.
ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ,తెలంగాణ రాష్ట్రంలో సుమారు 43.02 లక్షల మంది వికలాంగులు జీవిస్తున్నారు.వీరిలో 24.85 లక్షల మంది చేయూత పెన్షన్ కోసం దరఖాస్తు చేసుకున్నా ఇప్పటికీ పెండింగ్లో ఉన్నాయి.పెన్షన్లు మంజూరు కాకపోవడం వల్ల తీవ్రమైన ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని పేర్కొన్నారు. వికలాంగుల కార్పొరేషన్ ను బలోపేతం చేయాలని, ప్రతి జిల్లాలో టీసీపీసీ కేంద్రాలను ఏర్పాటు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అలాగే పంచాయతీరాజ్, మున్సిపల్ చట్టాల్లో సవరణలు చేసి,స్థానిక సంస్థల్లో వికలాంగులకు ప్రాతినిధ్యం కల్పించేలా ప్రత్యేక చట్టాన్ని అసెంబ్లీలో ఆమోదించాలని డిమాండ్ చేశారు. తమిళనాడు, రాజస్థాన్,ఛత్తీస్ఘడ్ రాష్ట్రాల్లో ఇప్పటికే అలాంటి చట్టాలు అమల్లో ఉన్నాయని గుర్తుచేశారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం కూడా తక్షణమే చట్టం చేసి వికలాంగుల రాజకీయ హక్కులను పరిరక్షించాలని వికలాంగుల హక్కుల జాతీయ వేదిక స్పష్టం చేసింది.
ఈ కార్యక్రమంలో ఎన్పీఆర్డి నేతలు హెచ్.నెహ్రూ, సత్యమ్మ,మురళీధర్ రెడ్డి,అంజయ్య, వసంత,నాగారం యాదయ్య,సుల్తాన్ తదితరులు పాల్గొన్నారు.

## సీ.ఎం.రిలీఫ్ ఫండ్ తో ఎంతో మంది పేదలకు లబ్ధి.. -ఎమ్మెల్యే సుదీర్ రెడ్డి..



బాధిత భార్య లక్ష్మీ కి 1,00,000 రూపాయల ఎల్.ఓ.సీ.అందజేస్తున్న ఎల్బీనగర్ ఎమ్మెల్యే సుదీర్ రెడ్డి..

**ప్రజావినికిడి,(ఎల్బీనగర్):** హస్తినపురం డివిజన్ పరిధిలోని టీ.కె.ఆర్.కాలేజ్ సమీపంలో నివాసం ఉండే రాము భుజం నొప్పులకు సంబంధించిన పలు సమస్యలతో బాధపడుతున్న నేపథ్యంలో అయితే వారి యొక్క ఆర్థిక స్థితులు బాగలేక వారు వారి యొక్క కుటుంబసభ్యులు ఎల్బీనగర్ ఎమ్మెల్యే సుదీర్ రెడ్డిని సంప్రదించారు.వెంటనే స్పందించిన సుదీర్ రెడ్డి అట్టి ఆపరేషన్ కు కావలసిన డబ్బుల వివరాలను ముఖ్యమంత్రి సహాయనిదికి దరఖాస్తు చేయడం జరిగింది.దానికి గాను వారికి 1,00,000(ఒక లక్ష రూపాయలు) ఎల్.ఓ.సీ.చెక్కు మంజూరు కావడం జరిగింది.ఈ సందర్భంగా సుదీర్ రెడ్డి మాట్లాడుతూ, పేదల ఆరోగ్య పరిరక్షణకు సీ.యం.సహాయనిధి దోహదపడుతుంది అని అన్నారు.ఈ పథకం పేదలకు ఓ వరం లాంటిది అని అన్నారు.పేద ప్రజలకు నాణ్యమైన అధునాతన వైద్య సేవలను పొందేందుకు సీ.ఎం.సహాయనిది అండగా ఉంటుంది అని అన్నారు.

# మండల కేంద్రంలో ప్రజా మరుగుదొడ్లు లేక
# అతివలకు ఎన్నో ఇబ్బందులు..

## మాతృమూర్తులకు ఇబ్బంది కరం.. అధికారులు,ప్రజా ప్రతినిధులు, ఆలోచించండి..
## భారతీయ జనతా పార్టీ మండల అధ్యక్షురాలు రొల్లు రాధిక ఆవేదన..

**ఇప్పటికైనా అధికారులు ప్రజాప్రతినిధులు స్పందించి మహిళలకు టాయిలెట్స్ కట్టించాలని డిమాండ్..**

**లేనియెడల అధికారులను ప్రజాప్రతినిధులను నిలదిస్తాం..**

**రాజకీయం చేస్తాలేను మహిళలకు ఇబ్బందులు కలుగుచున్నవి..**



**ప్రజావినికిడి,(కేశంపేట్):**అటు ఉద్యోగాల్లోఇటు వ్యాపారాల్లో మగవారితో సమానంగా అన్ని రంగాల్లో అడుగులు వేస్తున్న మహిళలు పలు సందర్భాల్లో ఇబ్బందులు పడుతున్నారు. ప్రభుత్వ,ప్రైవేటు కార్యాలయాలు, వ్యాపార కేంద్రాలకు పలు అవసరాల నిమిత్తం మండల కేంద్రానికి వచ్చే ఆడపడుచులకు ప్రజా మరుగుదొడ్లు అందుబాటులో లేకపోవడం ఇబ్బందులకు గురవుతున్న విషయాన్ని గ్రహించాలని..? అన్ని రకాలుగా అభివృద్ధి చెందుతున్న మండల కేంద్రంలో అవసరానికి ఆ ఒక్కటి కనిపించకపోవడంతో ఎటూ పోలేక శాపనార్థాలు పెట్టుకుంటూ..తిట్టుకుంటూ గ్రామాలకు తిరుగు ప్రయాణం కొనసాగిస్తున్నారు.పారిశుద్ధ్యం పై ప్రత్యేక జాగ్రత్తలు తీసుకోవాలని అధికారులు చెబుతున్న మాటలు, చేతలకు ఎలాంటి పొంతన లేకుండా పోతుందని ప్రజలు వాపోతున్నారు.

ఆ ఒక్కటి లేక అతివలకు ఎన్నో ఇబ్బందులు కేశంపేట మండల కేంద్రానికి ప్రతినిత్యం అనేక పనుల నిమిత్తం ఎంతో మంది వస్తుంటారు.గ్రామాల్లో పనిచేసే ఉద్యోగులు, మహిళా సంఘాల సభ్యులు, వ్యాపారులు, అవసరాల నిమిత్తం అడపాదడపా మండల కేంద్రంలో ఉన్న బ్యాంకులకు,ప్రభుత్వ, ప్రైవేటు కార్యాలయాలకు రాకపోకలు కొనసాగిస్తుంటారు. మరోపక్క రాష్ట్ర ప్రభుత్వం ప్రతి మండలకేంద్రంలోని రెవెన్యూ కార్యాలయంలను సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాలుగా మార్చి రిజిస్ట్రేషన్ లు కొనసాగిస్తోంది.మరో పక్క మండల కేంద్రంలో నిర్వహించే వారాంతపు సంతలకు గ్రామాల నుంచి ప్రజలు వచ్చి క్రయవిక్రయాలు నిర్వహిస్తుంటారు. దీంతో గంటల తరబడి అక్కడే ఉండాల్సి ఉంటుంది. మండలకేంద్రంలో ఎక్కడా ప్రజా మరుగుదొడ్లను అధికారులు ఏర్పాటు చేయలేదు.రిజిస్ట్రేషన్ ల కోసం ఎంతో మంది ప్రతినిత్యం వస్తున్న మరుగుదొడ్లు మాత్రం లేవు.దీంతో ప్రజలకు కనీస సౌకర్యాలు కల్పించాలని, మరుగుదొడ్లు లేకపోవడం బాధాకరమని విమర్శిస్తున్నారు. ఇప్పటికైనా అధికారులు, ప్రజాప్రతినిధులు పట్టించుకొని మండలకేంద్రంలో ప్రజా మరుగుదొడ్లు ఏర్పాటు చేయాలని భారతీయ జనతా పార్టీ మండల అధ్యక్షురాలు రొల్లు రాధిక డిమాండ్ చేస్తున్నారు.



## భారతీయ జనతా పార్టీ రాష్ట్ర అధ్యక్షుడిగా బాధ్యతలు స్వీకరించిన రామచందర్ రావుని కలిసి శుభాకాంక్షలు తెలియజేసిన మెదక్ జిల్లా బిజెపి పార్టీ అధ్యక్షులు వాల్దాస్ మల్లేష్ గౌడ్..

### మెదక్ ఎంపీ రఘునందన్ రావుని పరామర్శించిన మెదక్ జిల్లా అధ్యక్షులు..

**ప్రజావినికిడి,(మెదక్):** శనివారం రోజు హైదరాబాద్ నాంపల్లి లోని భారతీయ జనతా పార్టీ రాష్ట్ర అధ్యక్షులుగా బాధ్యతలు స్వీకరించినసందర్భంగా నారపురాజు రామచంద్ర రావు ని మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలపడం జరిగింది.ఈ కార్యక్రమంలోఎస్టి మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి రాములు నాయక్,నర్సాపూర్ పట్టణ ప్రధాన కార్యదర్శి సంఘసాని రాజు,మండల సీనియర్ నాయకులు నగేష్ గౌడ్,మహేందర్ గౌడ్, తదితర బిజెపి నాయకులు ఉన్నారు. అనంతరం మెదక్ పార్లమెంట్ సభ్యులు మాధవనేని రఘునందన్ రావు కాలికి శాస్త్ర చికిత్స జరిగి కోలుకుంటున్నా ఎంపీ ని వారినివాసంలో మర్యాదపూర్వకంగా కలిసి పరామర్శించడం జరిగింది వారు త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు బీజేవైఎం నాయకులు కలవడం జరిగింది.



## జగన్నాథుని ఆశీస్సులు అందరిపై ఉండాలి.

### మాజీ ఎమ్మెల్యే వై. అంజయ్య యాదవ్

### జగన్నాథ స్వామి రథయాత్ర ముగింపులో పాల్గొన్న అంజయ్య యాదవ్..





**ప్రజావినికిడి,(షాద్ నగర్):**పూరి జగన్నాథ స్వామి ఆశీస్సులు అందరిపై ఉండాలని మాజీ ఎమ్మెల్యే వై. అంజయ్య యాదవ్ ఆకాంక్షించారు. శనివారం షాద్ నగర్ పట్టణంలో కొనసాగిన పూరి జగన్నాథ స్వామి యాత్ర ముగింపు కార్యక్రమంలో పాల్గొని మాట్లాడారు. స్వామివారిని పూజించిన, రథయాత్రలో పాల్గొన్న సకల శుభాలు కలుగుతాయని పేర్కొన్నారు. ప్రపంచంలోనే ప్రతి హిందువు స్వామివారిని కొలుస్తూ తమ మొక్కలను తీర్చుకుంటారని,ప్రతి ఏటా పూరిలో నిర్వహించే స్వామివారి రథయాత్రలో లక్షలాదిమంది భక్తులు ప్రత్యక్షంగా పాల్గొని స్వామివారిని దర్శించుకుంటారని, ఈ సంస్కృతి మన హిందూ సంప్రదాయానికి నిదర్శనమని అభిప్రాయపడ్డారు. స్వామి వారి కృప దయతో సమృద్ధిగా వర్షాలు కురిసి రైతులు సుభిక్షంగా ఉండాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో మాజీ జడ్పీ వైస్ చైర్మన్ ఈట గణేష్,మాజీ మున్సిపల్ చైర్మన్ నరేందర్,నాయకులు వీరేశం గుప్తా,వెంకట్రాం రెడ్డి,భిక్షపతి,పిల్లి శేఖర్,జూపల్లి శంకర్, జిల్లేడు వెంకటేష్, కొండి యాదయ్య,పిన్నమోని గోపాల్ తదితరులు పాల్గొన్నారు.

# గంజాయి విక్రయాలకు "కార్మికులే" టార్గెట్..!

## షాద్ నగర్ నియోజకవర్గంలో ఎక్సైజ్ పోలీసుల దాడులు..

- **పోలీసుల అదుపులో గంజాయి విక్రయ నిర్వాహకుడు..**
- **ఎక్సైజ్ పోలీసుల చేతికి చిక్కిన గంజాయి చాక్లెట్లు.. గంజాయి విలువ 3.5 లక్షలు..**
- **షాద్ నగర్ మీడియా సమావేశంలో జిల్లా ప్రొహిబిషన్ ఎక్సైజ్ అధికారి ఉజ్వల రెడ్డి వెల్లడి..**



**ప్రజావినికిడి,(షాద్ నగర్):** వలస కార్మికులే టార్గెట్ గా ఇతర రాష్ట్రాలకు చెందిన వారిని గంజాయి కి బానిసలను చేస్తూ పరిశ్రమలలో కార్మికులుగా పనిచేయడానికి వచ్చిన వ్యక్తులకు ఇబ్బడి ముబ్బడిగా గంజాయి అమ్ముతున్న అక్రమ వ్యాపారిని ఎక్సైజ్ పోలీసులు పట్టుకున్నారు. విశ్వసనీయ సమాచారం ప్రకారం ఎక్సైజ్ శాఖ అధికారులు దాడులు నిర్వహించి లక్షలాది రూపాయల విలువైన గంజాయిని రెడ్ హ్యాండెడ్ గా పట్టుకున్నట్లు రంగారెడ్డి జిల్లా ప్రొహిబిషన్ అలాగే ఎక్సైజ్ శాఖ అధికారి ఉజ్వల రెడ్డి వివరించారు.షాద్ నగర్ ఎక్సైజ్ పోలీసు శాఖా కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో జిల్లా ప్రొహిబిషన్ అలాగే ఎక్సైజ్ అధికారి ఉజ్వల రెడ్డి మాట్లాడుతూ,ఇక్కడ పారిశ్రామిక ప్రాంతాల్లో కార్మికులుగా నివసిస్తున్న వారికి గంజాయి వికరించేందుకు నందిగామ సమీపంలోని అయ్యప్ప స్వామి టెంపుల్ వద్ద ఒక చిన్న హెూటల్ అదేవిధంగా కిరాణం వ్యాపారం నిర్వహిస్తూ బీహార్ రాష్ట్రానికి చెందిన పింటూ సింగ్ అనే వ్యక్తి ఉత్తర భారత దేశంలోని కొన్ని రాష్ట్రాల నుండి గంజాయిని తీసుకువచ్చి గుట్టు చప్పుడు కాకుండా పలు కంపెనీలలో పనిచేస్తున్న ఇతర రాష్ట్రాల కార్మికులకు వాటిని అమ్ముతున్నట్లు పేర్కొన్నారు.వారం రోజులు పాటు నిఘా ఉంచి శనివారం సదరు వ్యక్తిని పట్టుకొని నిందితుని వద్ద 2.250 కిలో గ్రాముల ఎండు గంజాయి,9.13 కిలోగ్రాముల గంజాయి చాక్లెట్లను స్వాధీనం చేసుకున్నట్లు ఆమె తెలిపారు.స్వాధీనం చేసుకున్న ఎండు గంజాయి అలాగే గంజాయి చాక్లెట్ల విలువ సుమారు 3.5 లక్షల వరకు ఉంటుందని ఆమె తెలిపారు.అరెస్టు చేసిన నిందితుని పూర్తిస్థాయిలో విచారణ జరుపుతున్నామని, విచారణ అనంతరం కోర్టులో హాజరు పరుస్తామని తెలిపారు. ఎక్సైజ్ దాడుల్లో నందిగామ ఏరియా ఎక్సైజ్ సబ్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ సునీత, షాద్ నగర్ ఏరియా ఎక్సైజ్ సబ్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ శ్రీనివాస్, ఎక్సైజ్ పోలీసులు రవి,సుధీర్,వినోద్, రాజయ్య,రోహిత్ తదితరులు పాల్గొన్నారు.

# షాద్‌నగర్ ను "షాన్ దార్ నగర్" గా మారుస్తా..!

**షాద్‌నగర్ ఎమ్మెల్యే "వీర్లపల్లి శంకర్"**

**మొత్తం "ఆరు వార్డుల్లో" రూ. 21కోట్ల 58 లక్షల 75 వేలతో అభివృద్ధి**

**షాద్‌నగర్ మున్సిపాలిటీలో అభివృద్ధిని నిరంతరం కొనసాగిస్తాం**

**"ఎమ్మెల్యే" సుడిగాలి పర్యటనతో సుడి తిరిగిన పట్టణ అభివృద్ధి**

**కన్నుల పండుగగా సాగిన శంకుస్థాపనల కార్యక్రమం**

**కాంగ్రెస్ సైన్యంతో "బుల్లెట్ బైకు"పై ఎమ్మెల్యే శంకర్ పర్యటనలు**

**మున్సిపల్ కమిషనర్ సునీత రెడ్డి ఆధ్వర్యంలో శంకుస్థాపనల ఏర్పాట్లు..**

**రాజకీయాలకు అతీతంగా అభివృద్ధి కోసం హాజరైన బస్తీ వాసులు..**

**ప్రజావినికిడి,(షాద్ నగర్):**షాద్ నగర్ పట్టణాన్ని షాన్ దార్ నగర్ గా మారుస్తానని, రాజకీయాలకు అతీతంగా అభివృద్ధి కోసం బస్తివాసులు శంకుస్థాపనలకు తరలిరావడం హర్షించదగ్గ పరిణామం అని పట్టణంలో నూతన ఒరవడి మొదలైందని షాద్ నగర్ ఎమ్మెల్యే రాష్ట్ర ప్రభుత్వ రంగ సంస్థల చైర్మన్ "వీర్లపల్లి శంకర్" అన్నారు.శనివారం షాద్ నగర్ మున్సిపాలిటీ పరిధిలోని ఆరు వార్డుల్లో స్థానిక ఎమ్మెల్యే,ప్రభుత్వ రంగ సంస్థల చైర్మన్ "వీర్లపల్లి శంకర్" సుడిగాలి పర్యటన ద్వారా అనేక వార్డుల్లో మొత్తం "ఆరు వార్డుల్లో" రూ. 21కోట్ల 58 లక్షల 75 వేలతో అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపన చేశారు. మున్సిపల్ కమిషనర్ సునీత రెడ్డి ఆధ్వర్యంలో సిబ్బంది అనేక వార్డులో వివిధ కార్యక్రమాలలో భాగంగా సిసి రోడ్లు, అండర్ గ్రౌండ్ డ్రైనేజీలు ఇతర పనులకు ఎమ్మెల్యే శంకర్ లాంచనంగా శంకుస్థాపన చేశారు. ఆయా వార్డుల్లో పార్టీలకు అతీతంగా ప్రజలు ఈ కార్యక్రమాల కోసం బస్తీ వాసులు తరలిరావడం పట్ల ఎమ్మెల్యే శంకర్ ఆనందం వ్యక్తం చేశారు.పార్టీలకు అతీతంగా స్పందించిన నాడే ఆయా వార్డులు అభివృద్ధి చెందుతాయని పట్టణం మొత్తం సుందరీకరణ జరుగుతుందని ఎమ్మెల్యే స్పష్టం చేశారు.మున్సిపాలిటీ పరిధిలోని మూడోవాడు చటాన్ పల్లిలో మొదట సిసి రోడ్ల నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు. అదేవిధంగా 21 వ వార్డులో సిసి రోడ్డు పనులు,ఆరో వార్డులో టీచర్స్ కాలనీ మరియు సాయిబాబా కాలనీలో సిసి రోడ్ల నిర్మాణాలకు శంకుస్థాపన చేశారు. అదేవిధంగా పట్టణంలోని ఏడో వార్డులో సిసి రోడ్ నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు. తొమ్మిదో వార్డులో భగీరథ కాలనీ లో అండర్ గ్రౌండ్ డ్రైనేజీ నిర్మాణ పనులకు మరియు జిహెచ్ఆర్ పార్క్ అభివృద్ధికి శంకుస్థాపన చేశారు. అదేవిధంగా 10వ వార్డులో పరిగి రోడ్డు నుంచి సీఎస్కే వరకు సిసి రోడ్డు నిర్మాణ పనులకు పెద్ద ఎత్తున శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా స్థానిక నేత సయ్యద్ ఇబ్రహీం తదితర సీఎస్కే సంక్షేమ అసోసియేషన్ సభ్యులు ఎమ్మెల్యేకు ధన్యవాదాలు తెలిపారు.పార్టీలకు అతీతంగా ఎమ్మెల్యే కార్యక్రమానికి సయ్యద్ ఇబ్రహీం స్థానికులు తరలిరావడంతో ఆయన ఆనందం వ్యక్తం చేశారు.



### గతంలో నాణ్యతలేని పనులు..

గత ప్రభుత్వం పట్టణంలో నాణ్యతలేని పనులు చేపట్టి అనేక ముఖ్యమైన కాలనీలో సిసి రోడ్లు తెల్లబోయాయని ఎమ్మెల్యే శంకర్ విమర్శించారు.ఒక మాస్టర్ ప్లాన్ సరిగ్గా లేక ఇంజనీరింగ్ వ్యవస్థ సరైన నిర్ణయాలు తీసుకోలేక సిసి రోడ్లు గుంతల మయమయ్యాయని, రాళ్లు తేలిపోయాయని విచారం వ్యక్తం చేశారు.గత కాంట్రాక్టర్ల పనితీరు ఆనాటి పాలకుల లాభపక్ష తదితర అంశాలతో అభివృద్ధి పనులు పట్టణంలో నాణ్యత లేకుండా జరిగాయని ఎమ్మెల్యే శంకర్ ఆరోపించారు. పార్కులు సిసి రోడ్డు అంతర్గత మురుగు కాలువలు తదితర అంశాలను పరిగణలోకి తీసుకొని రాజకీయాల్లో కొతీతంగా ప్రజలు మెచ్చిన విధంగా అభివృద్ధి కార్యక్రమాలు చేపడుతున్నామని తెలిపారు.



### నీ బుల్లెట్టు బండి ఎక్కి వచ్చేస్తారో..

నీ బుల్లెట్టు బండి ఎక్కి వచ్చేస్తారో..అన్నట్టు స్థానిక ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ తన వాహనాన్ని వదిలి మున్సిపల్ పట్టణంలో కార్యకర్తల బుల్లెట్టు బైకులపై అభివృద్ధి పనుల కోసం పర్యటించారు.అందే మోహన్,శ్రీశైలం గౌడ్, పులిమామిడి రాజేష్ తదితర బుల్లెట్ వాహనాలపై ఎమ్మెల్యే ఆరు వార్డులలో పర్యటించారు.యువ కార్యకర్తలతో మమేకమై ఎమ్మెల్యే శంకర్ కళ్ళజోడు పెట్టుకుని కార్యకర్తల్లో ఉత్సాహం నింపుతూ అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాల్లో ముందుకు సాగారు. ఎమ్మెల్యే శంకుస్థాపనలు చేసిన ప్రతి కాలనీలలో స్థానికులు బ్యాండ్ బాజా,టపాసుల మోతలతో కార్యక్రమాలను రక్తి కట్టించారు.భారీ స్వాగత సత్కారాలతో ఎమ్మెల్యే శంకర్ పర్యటనలు జరిగారు. అదేవిధంగా ఆయా కాలనీలలో బస్తీ పెద్దలతో వారి స్వగృహాలకు వెళ్లి ఎమ్మెల్యే కాసేపు తేనీటి విందు స్వీకరించారు.ఈ కార్యక్రమాల్లో స్థానిక మున్సిపల్ కమిషనర్ సునీత రెడ్డి,మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ మహమ్మద్ అలీ ఖాన్ బాబర్,పట్టణ అధ్యక్షుడు చెన్నయ్య, మాజీ మున్సిపల్ చైర్మన్ విశ్వం, అదేవిధంగా సీనియర్ నాయకులు సయ్యద్ ఇబ్రహీం,జమ్రుద్ ఖాన్,సర్వర్ పాషా, శ్రావణి,సీఎస్కే శ్రీనివాస్ రెడ్డి, రమాదేవి,జాకీరుద్దీన్, ముబారక్, రఘునాయక్,చెంది తిరుపతిరెడ్డి,ఇబ్రహీం, లింగారెడ్డి గూడా అశోక్,పార్టీకి చెందిన పలు విభాగాల నాయకులు, కార్యకర్తలుతదితరులు పాల్గొన్నారు.

# "యువనేత" పేరు ఎత్తితే మీకెందుకు ఉలుకు..?

- గుమ్మడికాయల దొంగ అన్నట్టు షాద్ నగర్ బిఆర్ఎస్ యవ్వారం..
- మీ అరాచకాల వెనకున్నోడి ముసుగును తొలగిస్తాం..!
- మా వ్యక్తిగత సంభాషణ విన్నోడు తెలిస్తే బట్టలూడదీసి కొడతాం..
- షాద్ నగర్ ఎమ్మెల్యేకే.. మీ అల్టిమేటమా..?
- ఫోన్ ట్యాపింగ్ వ్యవహారంపై సిగ్గులేకుండా మమ్మల్ని బెదిరిస్తారా..?
- మీడియా సమావేశం పెట్టీ ఎమ్మెల్యేకు వార్నింగ్ ఇచ్చిన బిఆర్ఎస్ నేతలపై పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు..



**ప్రజావినికిడి,(షాద్ నగర్):**గుమ్మడికాయల దొంగ అంటే భుజాలు తడుముకున్నట్లు షాద్ నగర్ బిఆర్ఎస్ నాయకుల వాళ్ళకం చూస్తుంటే తమకు అనేక అనుమానాలు కలుగుతున్నాయని, ఫోన్ ట్యాపింగ్ వ్యవహారంలో షాద్ నగర్ కాంగ్రెస్ నాయకుల ట్యాపింగ్ వెనుక ఉన్న యువ నాయకుడు ఎవరో సదరు ప్రెస్ మీట్ పెట్టిన నాయకులే పోలీసులకు ఆచూకీ చెప్పాలని లేకపోతే చట్ట ప్రకారం ఆ నాయకుడి అరాచకాల అంతు తెలుస్తామని షాద్ నగర్ కాంగ్రెస్ నాయకులు బిఆర్ఎస్ నాయకులకు గట్టి కౌంటర్ ఇచ్చారు. శనివారం సాయంత్రం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో షాద్ నగర్ వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ మహమ్మద్ అలీ ఖాన్ బాబర్,కాంగ్రెస్ ఆదివాసి రాష్ట్ర కోఆర్డినేటర్ పి. రఘునాయక్,కొత్తూరు మండల అధ్యక్షుడు హరినాథ్ రెడ్డి,ఓబీసీ సెల్ తాలూకా చైర్మన్ చంద్రశేఖర్ తదితరులు ఏర్పాటుచేసిన మీడియా సమావేశంలో వారు మాట్లాడారు.గిరిజన ఆదివాసి కాంగ్రెస్ రాష్ట్ర కోఆర్డినేటర్ రఘునాయక్ మాట్లాడుతూ, జూబ్లీహిల్స్ పోలీస్ స్టేషన్ ఎసిపి వెంకటగిరి నుండి తనకు సమాచారం వచ్చిందని తన ఫోన్ టాపింగ్ జరిగినట్టు పేర్కొన్నారని తన ఫోన్ ట్యాపింగ్ వ్యవహారంలో త్వరలో విచారణకు హాజరు కాబోతున్నట్లు తెలిపారు.అదేవిధంగా ఇటీవల షాద్ నగర్ బిఆర్ఎస్ పార్టీకి చెందిన నాయకులు మన్నె నారాయణ యాదవ్,లక్ష్మణ్ నాయక్,పిల్లి శేఖర్, గుండు అశోక్,శీలం శ్రీకాంత్,జూపల్లి శంకర్,సంజు నాయక్ తదితరులు యువనేతను విమర్శించారని ఆరోపిస్తూ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ 48 గంటలలోపు సమాధానం చెప్పకపోతే న్యాయ విచారణ ఎదుర్కోవాల్సి ఉంటుందని పరిణామాలు తీవ్రంగా ఉంటాయని సాక్షాత్తు ఎమ్మెల్యేని బెదిరించడాన్ని బట్టి చూస్తే ఈ ఫోన్ ట్యాపింగ్ వ్యవహారంలో ప్రెస్ మీట్ పెట్టిన నాయకులకు ఏం సంబంధమని ప్రశ్నించారు.ఆ యువ నాయకుడు ఎవరో తెలిస్తే పోలీసులకు చెప్పాలని లేకపోతే చట్టపరంగా వీరిపై చర్య తీసుకోవడం జరుగుతుందని వారు పేర్కొన్నారు. గుమ్మడికాయల దొంగ అంటే భుజాలు ఎగిరేసినట్టు ఎవరి పేరు ఉచ్చరించకుండా ఏ పార్టీ పేరు చెప్పకుండా యువ నాయకుడు మా ఫోన్లు టాపింగ్ చేసినట్లు మాకు అనుమానాలు ఉన్నాయని చెప్పగానే టిఆర్ఎస్ నాయకులు వెంటనే మీడియా సమావేశం ఏర్పాటు చేసి ఎమ్మెల్యేకే వార్నింగ్ ఇవ్వడం వెనుక కుట్ర చేసింది ఎవరో చెప్పాలని రఘునాయక్ డిమాండ్ చేశారు.

**బట్టలూడదీస్తాం.. బజారులో తిప్పుతాం..**

షాద్ నగర్ లో తన ఫోనుతోపాటు కాంగ్రెస్ పార్టీకి చెందిన కృష్ణారెడ్డి,జమ్రుద్ ఖాన్,శ్రావణి తదితరుల ఫోన్లు ట్యాపింగ్ చేసిన వెధవలు ఎవరో త్వరలోనే చట్ట ప్రకారం తేల్చుకుంటామని తమకు కొన్ని అనుమానాలు ఉన్నాయని రఘునాయక్ తీవ్రంగా స్పందించారు.వ్యక్తిగత సంభాషణలు విన్న వాళ్లకు ఏ అధికారం ఉందని తమ ఫోన్లను ట్యాపింగ్ చేశారని ప్రశ్నించారు.ఫోన్ ట్యాపింగ్ చేసిన ఎవరైనా సరే తమకు వారి ఆచూకీ తెలిస్తే వాళ్ల బట్టలు ఊడదీసి బజారులో ఊరేగిస్తామని ఘాటుగా విమర్శలు గుప్పించారు.ఏలాంటి అర్థంపర్థం లేకుండా తమ ఎమ్మెల్యేను 48 గంటల్లో వివరణ ఇవ్వాలని వార్నింగ్ ఇచ్చిన సదరు బిఆర్ఎస్ నాయకుల పై పోలీస్ స్టేషన్లో లిఖితపూర్వక ఫిర్యాదు చేయబోతున్నట్లు రఘు ప్రకటించారు. అధికారం ఉంది కదా అని విచ్చలవిడిగా ప్రజల జీవితాలతో చెలగాటమాడిన అరాచక శక్తుల ఆట కట్టించేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం సిద్ధంగా ఉందన్నారు.

**మీడియాపై కుట్రలు సహించం**

ఫోన్ ట్యాపింగ్ వ్యవహారంలో తామిచ్చిన ప్రెస్ స్టేట్మెంట్లను విడుదల చేసిన మీడియా ప్రతినిధులపై కక్ష కట్టి వ్యక్తిగత నోటీసులు పంపించడం సిగ్గుచేటని రఘునాయక్ ఆవేదన వ్యక్తం చేశారు.గత పదేళ్లు మీడియాపై అక్రమ కేసులు రౌడీషీట్లు పెట్టిన నాయకులు ఇప్పుడు మళ్లీ మీడియా ఫోన్ ట్యాపింగ్ వ్యవహారంలో వాస్తవాలు ప్రజలకు వివరించకుండా భయభ్రాంతులకు గురి చేసే విధంగా ఇల్లీగల్ నోటీసులను జారీ చేస్తుండడం బట్టి చూస్తే ఫోన్ ట్యాపింగ్ వ్యవహారానికి ఈ నోటీసులు అందజేసిన వారికి కచ్చితంగా సంబంధం ఉందని తమకు అర్థమవుతుందని అన్నారు.పోలీసులు నిష్పక్షపాతంగా ఇలాంటి వారిపై కఠిన చర్యలు తీసుకొని క్రిమినల్ కేసులు నమోదు చేయాలని రఘునాయక్ డిమాండ్ చేశారు. తమ బండారం ఎక్కడ బయటపడుతుందోనని ముందస్తుగానే బెదిరింపులకు దిగుతున్నారని అందుకు తార్కానమే ఈ సంఘటనలు అని రఘునాయక్ అనుమానం వ్యక్తం చేశారు.మీడియా జోలికి వస్తే కాంగ్రెస్ ప్రభుత్వం చూస్తూ ఊరుకోదని మీడియాకు అండగా నిలబడతామని రఘునాయక్ పేర్కొన్నారు.

**బరాబర్ యువ నాయకుడని చెప్తాం**

ఫోన్ ట్యాపింగ్ వ్యవహారంలో యువ నాయకుడి పేరు బరాబర్ చెబుదామని తమకు అనుమానాలు ఉన్నప్పుడు ఎందుకు వదిలిపెడతామని మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ మహమ్మద్ అలీ ఖాన్ బాబర్ పేర్కొన్నారు.యువ నాయకుడు అని చెబితే మీడియాపై దౌర్జన్యం చేయడం, ముందస్తుగానే హెచ్చరికలు ఎమ్మెల్యేకు జారీ చేయడం వంటి ఘటనలు చూస్తుంటే తమకు అనుమానాలు ఎన్నో ఉన్నాయని, బరాబర్ యువ నాయకుడనీ చెబుతామని ఎవరికీ భయపడే ప్రసక్తే లేదని అన్నారు.తనకు కూడా ఫోన్ ట్యాపింగ్ వ్యవహారాలు విచారణకు రావాలని సమాచారం వచ్చిందని ఈ సందర్భంగా పేర్కొన్నారు.ఇంకా కెసిఆర్ ప్రభుత్వమే నడుస్తుందన్న భ్రమలో ఇక్కడి నాయకులు బ్రతుకుతున్నారని ఇంకా అరాచకాలకు పాల్పడటం ఏమైనా చేస్తామంటే చూస్తూ ఊరుకోమని తాము కూడా రాజకీయంగా మంచివార్తను ఉండాలని ఉద్దేశంతో ఉన్నామని కానీ ఇలా బెదిరింపులకు హెచ్చరికలకు పాల్పడితే తాము చూస్తూ ఊరుకోమని గట్టిగా సమాధానం చెబుతామని బాబర్ హెచ్చరించారు. బరాబర్ యువ నాయకుడు విషయంలో ఒకే స్టాండ్ పై ఉంటామని పోలీసులకు సదన్ నాయకుడిపై ఫిర్యాదు చేయబోతున్నట్లు తెలిపారు.చిల్లర రాజకీయాలు మనకు కాకపోతే వాళ్లకే నష్టమని హెచ్చరించారు. కాంగ్రెస్ పార్టీపై, ఎమ్మెల్యే పై, మీడియాపై ఫోన్ ట్యాపింగ్ వ్యవహారంలో బెదిరింపులకు దిగుతున్న వారి వెనుక కుట్ర నడిపిస్తున్న అరాచక శక్తి ముసుగు తీసే రోజు దగ్గరపడిందని బాబర్ స్పష్టం చేశారు.

## చౌడమ్మగుట్ట శ్రీ ఆంజనేయ స్వామి దేవాలయంలో ఘనంగా పల్లకీ సేవ

### దేవాలయ కమిటీ ఆధ్వర్యంలో అన్నదానం

**ప్రజావినికిడి,(షాద్ నగర్):**మున్సిపాలిటి పరిధిలోని సోలిపూర్ చౌడమ్మగుట్ట శ్రీ ఆంజనేయస్వామి దేవాలయంలో శనివారం భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ సందర్భంగా తెల్లవారుజాము నుంచి భక్తులు ప్రత్యేక పూజలు,అభిషేకాలు నిర్వహించారు.భజన భక్త బృందం సభ్యుల ఆధ్వర్యంలో స్వామివారి పల్లకి సేవ వైభవంగా నిర్వహించారు.శ్రీ ఆంజనేయస్వామి విగ్రహాన్ని పల్లకిలో మోస్తూ శ్రీరామ జయరామ,జయ జయ రామ నినాదాలతో ఆట పాటలతో,భజనలతో భక్తులు పెద్ద ఎత్తున ఊరేగింపు నిర్వహించారు.భక్తి పాటలు భజనలతో ఆలయంలో శ్రీ రామ నామస్మరణతో మార్మోగింది. ఆలయ ప్రధాన అర్చకులు రఘుపతిరావు, రాఘవేంద్ర చార్య, అర్చకులు కృష్ణ, ప్రమోద్,సునీల్ పంతులు ఆధ్వర్యంలో భక్తులకు ప్రత్యేక పూజలు నిర్వహించి తీర్థ ప్రసాదాలు అందజేశారు.ఈ సందర్భంగా ఆలయ ప్రధాన అర్చకులు రఘుపతి రావ్ మాట్లాడుతూ ఆదివారం తొలి ఏకాదశి సందర్భంగా దేవాలయం ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు.భక్తులు ఉపవాస దీక్షలతో పూజా కార్యక్రమం నిర్వహించుకోవాలని తెలిపారు.అనంతరం దేవాలయ అభివృద్ధి కమిటీ ఆధ్వర్యంలో భక్తులకు అన్నదాన కార్యక్రమం





నిర్వహించారు. అదేవిధంగా భజన భక్త బృందం సభ్యుడు యాదగిరి పల్లకి స్టాండ్ ను అందజేశారు ఈ సందర్భంగా వారికి దేవాలయ అభివృద్ధి కమిటీ ఆధ్వర్యంలో కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ పులిమామిడి శ్రీశైలం గౌడ్,జి.వసంతరావు, అన్నారం రఘు గౌడ్, గడ్డమీద రమేష్ ముదిరాజ్,శంకర్ గౌడ్,క్యాసెట్ శ్రీనివాస్,సుప్ప నర్సింలు,కిషన్ నాయక్,రాఘవేందర్, నారాయణ,వీర్లపల్లి కృష్ణయ్య,లక్ష్మికాంత్ రెడ్డి,కృష్ణ చారి, శంకరయ్య,వీఆర్వో బచ్చన్న,సుప్ప కృష్ణయ్య,యాదగిరి, పి.ప్రవీణ్ గౌడ్,పద్మా వెంకటేష్,గోరియా నాయక్,కొత్త సత్తయ్య గౌడ్,శ్రీనివాస్,రమేష్, రవి,సుధాకర్ రెడ్డి, హనుమంత్ రెడ్డి, రవీందర్,మాజీ వార్డు సభ్యులు సింగపాగ లక్ష్మయ్య, భజన భక్త బృందం మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## హైదరాబాద్ లో కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి ని కలిసిన నెల్లి శ్రీవర్ధన్ రెడ్డి..

ప్రజావినికిడి,(షాద్ నగర్):హైదరాబాద్ లో జరుగుతున్న మైనింగ్ నేషనల్ కాన్ఫరెన్స్ లో భాగంగా శనివారం రోజు కేంద్ర బొగ్గు గనుల శాఖ మంత్రి వర్యులు గంగాపురం కిషన్ రెడ్డిని బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు నెల్లి శ్రీవర్ధన్ రెడ్డి మర్యాద పూర్వకంగా కలిశారు.ఇందులో భాగంగా కిషన్ రెడ్డి నాయకత్వం లో గత సంవత్సర కాలములో రికార్డు స్థాయిలో బొగ్గు ఉత్పత్తి ,మైనింగ్ జరిగిందని దేశ ఆర్థిక వ్యవస్థ భలోపేతం కావడములో మైనింగ్ ఆదాయం ప్రముఖ పాత్ర వహిస్తుంది శ్రీవర్ధన్ రెడ్డి అన్నారు.ఈ సమావేశములో దేశములోని బొగ్గు ఉత్పత్తి సంస్థల అధికారులు పాల్గొన్నారు.



## నూతనంగా ఎన్నికైన మునురుకాపు సంఘం రాష్ట్ర అధ్యక్షుడు, ప్రధాన కార్యదర్శి మహిళ అధ్యక్షురాలుకు ఘన సన్మానం.

**ప్రజ వినికిడి, (హైదరాబాద్):**అంబర్ పేట్ మున్నూరు కాపు సంఘం ఆధ్వర్యంలో శనివారం రోజు రాష్ట్ర అధ్యక్షుడు పుట్టం పురుషోత్తం కుమహిళా అధ్యక్షురాలు బండి పద్మ కు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పెద్ది పెంటయ్య కు సన్మాన కార్యక్రమం అంబర్పేట్ అలీ కేఫ్ వద్ద కృష్ణారెడ్డి ఫంక్షన్ హాల్ లో జరిగింది కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా రాష్ట్ర అధ్యక్షుడు పుట్టం పురుషోత్తం రాష్ట్ర మహిళ అధ్యక్షురాలు బండి పద్మ ప్రధాన కార్యదర్శిపెద్ది పెంటయ్య ఆకుల సంధ్యారాణి పుంజాల అనురాధమన్యం అరుణ తులసి అనురాధ శైలజ కార్యక్రమంలో పాల్గొనడం జరిగింది. ఈ కార్యక్రమానికి మహిళలు వచ్చి విజయవంతం చేసినందుకు వారికి మా మహిళసంఘం తరఫున కృతజ్ఞతలు తెలిపారు.



# ఉపాధి హామీ కి నిధులు పెంచాలి

## రాష్ట్ర అధ్యక్షులు కలకొండ కాంతయ్య

- ఇందిరమ్మ ఇండ్ల పథకంలో ఎస్సీ ఎస్టీలకు ప్రభుత్వ హామీ ప్రకారం ఆరు లక్షలు ఇవ్వాలి పాలమాకుల జంగయ్య
- వ్యవసాయ కార్మికుల సమస్యలు ప్రభుత్వాలకు ఎందుకు పట్టవు సమాధానం చెప్పాలి. పుస్తకాల నర్సింగరావు

**ప్రజావినికిడి,(షాద్ నగర్)**షాద్ నగర్ పట్టణం లో పెన్షనర్స్ భవనంలో తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం బికేఎంయు జిల్లా 9వ మహాసభ జిల్లా అధ్యక్షులు జే అంజయ్య అధ్యక్షతన జరిగింది.ఈ మహాసభకు ముఖ్య అతిథిగా విచ్చేసినటువంటి రాష్ట్ర అధ్యక్షులు కలకొండ కాంతయ్య మాట్లాడుతూ,కేంద్ర నరేంద్ర మోడీ ప్రభుత్వం ఉపాదిహామి రోజురోజుకు నిర్వీర్యపరుస్తుందని మండిపడ్డారు. 2005లో ఎంతో ప్రతిష్టాత్మకంగా ప్రారంభించిన ఈ పథకం పేదలకు వ్యవసాయ కార్మికులకు జీవనోపాధిగా బ్రహ్మాండంగా కొనసాగిందని అన్నారు అలాంటి పేదల సంబంధించిన పథకం సరైన నిధులు కేటాయించక పథకంలో పనిచేస్తున్న ఉద్యోగులను తీసివేయడం వెనక ఉన్న ఉద్దేశం పథకాన్ని నిర్వీర్యపరిచి ఎత్తేయాలను వియోచన చేస్తుందని ఆరోపించారు ఉపాధి హామీ పథకం జోలికి వస్తే తీవ్రమైన పరిణామాలు ఉంటే అని ఆయన హెచ్చరించారు.




సిపిఐ జిల్లా కార్యదర్శి పాలమాకుల జంగయ్య మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల ముందు ఇచ్చిన హామీలలో ఆరు గ్యారంటీలు ముఖ్యమైనవని వాటిలో ఇందిరమ్మ ఇండ్ల పథకం చాలా కీలకమైందని అన్నారు. అలాంటి పథకాన్ని ఎస్సీ ఎస్టీలకు ఆరు లక్షలు ఇస్తామని హామీ ఇచ్చి నేడు రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఐదు లక్షలు ప్రొస్డింగ్ లు దళిత గిరిజనుల లబ్ధిదారుల చేతిలో పెట్టి చేతులు దులుపుకుంటుంది అని మండిపడ్డారు. చిత్తశుద్ధి లేని హామీలు ఇస్తున్న రేవంత్ రెడ్డి కాంగ్రెస్ ప్రభుత్వం పథకాలు అమలు పరిశ్రమడంలో పునర్ ఆలోచన చేయాలని ఆయన సూచించారు. వెంటనే దళిత గిరిజనులకు ఆరు లక్షలు ఇంటి నిర్మాణం కోసం ఇవ్వాలని ఆయన డిమాండ్ చేశారు లేనియెడల జిల్లా వ్యాప్తంగా దళిత గిరిజన లబ్ధిదారులను సమీకరించి పెద్ద ఎత్తున సిపిఐ ప్రజాసంఘాల ఆధ్వర్యంలో ఆందోళన కార్యక్రమాలు నిర్వహిస్తామని హెచ్చరించారు

సిపిఐ మాజీ జిల్లా కార్యదర్శి పుస్తకాల నర్సింగరావు మాట్లాడుతూ, వ్యవసాయ కార్మికుల పట్ల కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలకు చిత్తశుద్ధి లేదు అని మండిపడ్డారు ఉచిత బియ్యం ఇచ్చి ప్రజల ఓట్లు కొల్లగొట్టి అధికార దాహంతో జల్సాలు చేస్తున్నారు కేంద్ర నరేంద్ర మోడీ ప్రభుత్వం అన్నారు. స్వతంత్రం వచ్చినప్పటి నుంచి నేటి వరకు పేదలు పేదలుగానే ఉన్నారని పేదల బతుకులు ఎలాంటి మార్పు జరగడం లేదని పేదలు పోరాటాల శరణమని వ్యవసాయ కార్మికులకు పిలుపునిచ్చారు.

ఈ మహాసభను ఉద్దేశించి ఏఐటీయూసీ రాష్ట్ర కార్యదర్శి ఓరుగంటి యాదయ్య ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి పానుగంటి పర్వతాలు గ్రామపంచాయతీ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు టంగుటూరి నరసింహారెడ్డి మాట్లాడారు

ఈ మహాసభలు మూడు సంవత్సరాలకు ఒకసారి జరుగుతాయని ఈ మూడు సంవత్సరాల కాలంలో చనిపోయిన నాయకులకు అందరికీ సంతాప సూచకంగా రెండు నిమిషాలు మహాసభ మౌనం పాటించింది అనంతరం మూడు సంవత్సరాల కు సంబంధించిన కార్యక్రమాల రిపోర్టు ను జిల్లా ప్రధాన కార్యదర్శి బుద్ధుల జంగయ్య ప్రవేశపెట్టారు అనంతరం జిల్లా వ్యాప్తంగా వచ్చిన మండల నాయకత్వం చర్చల్లో పాల్గొని చర్చించారు అని బుద్ధుల జంగయ్య తెలియజేశారు ఈ కార్యక్రమంలో జిల్లా కార్య నిర్వాహక అధ్యక్షులు ఎస్ లక్ష్మయ్య రమేష్ యాదవ్ జిల్లెల్ల వెంకటేష్ స్వరూప యశోద రాజు నాయక్ రాములు జి జంగయ్య బాలకృష్ణయ్య సిబి చంద్రయ్య సుధీర్ దామోదర్ రెడ్డి లింగం తదితరులు పాల్గొన్నారు.

## మణికొండ మున్సిపాలిటీలో అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు

### చేసిన స్థానిక ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్



**ప్రజావినికిడి, (రాజేంద్రనగర్ ):**మణికొండ మున్సిపాలిటీ పరిధిలో పలు అభివృద్ధి పనులకు ఈరోజు ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ శంకుస్థాపనలు మరియు ప్రారంభోత్సవాలు చేశారు. శివ నగర్ కమ్యూనిటీ హాల్ వార్డు నెం.18 లో 42.00 లక్షల రూపాయల వ్యయంతో నిర్మించి శివ నగర్ కమ్యూనిటీ హాల్ ప్రారంభోత్సవం చేశారు.ఆల్కాపూర్ లోని పార్క్-1వార్డు నెం.9 లో 100.00 లక్షల రూపాయల అంచనా వ్యయంతో నిర్మించిన పార్క్-1 ని సందర్శించారుస్పెక్ట్రమ్ విల్లాస్ వద్ద బాక్స్ కల్వర్ట్ వార్డు నెం.7 లో 75.00 లక్షల రూపాయల అంచనా వ్యయంతో నిర్మించిన బాక్స్ కల్వర్ట్ ప్రారంభోత్సవం.వెంకటేశ్వర కాలనీలో సీసీ రోడ్డు వార్డు నెం. 4 లో 50.00 లక్షల రూపాయల అంచనా వ్యయంతో నిర్మించనున్న సీసీ రోడ్డుకు ఉదయం శంకుస్థాపన,అలిజాపూర్ రోడ్డులో సెంట్రల్ మీడియన్ వార్డు నెం.6 లో 50.00 లక్షల రూపాయల అంచనా వ్యయంతో నిర్మించనున్న సెంట్రల్ మీడియన్‌కు శంకుస్థాపనతిరుమల హిల్స్ పార్క్:వార్డు నెం.17 లో 60.00 లక్షల రూపాయల అంచనా వ్యయంతో నిర్మించిన తిరుమల హిల్స్ పార్క్ ప్రారంభోత్సవం. శివాజీ నగర్ కమ్యూనిటీ ప్రారంభోత్సవం చేశారు ఈ కార్యక్రమంలో మణికొండ మున్సిపల్ చైర్మన్ కస్తూరి నరేందర్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు.

# కార్యకర్తల మనోవేదనను అధిష్టానం దృష్టికి తీసుకెళ్లా

**: మధుయాష్కీ గౌడ్.. త్వరలోనే సానుకూల నిర్ణయాలు వస్తాయి**

**ఖర్గే సభను విజయవంతం చేసిన కార్యకర్తలకు కృతజ్ఞతలు**



**ప్రజావినికిడి,(ఎల్బీనగర్):**కాంగ్రెస్ పార్టీ కోసం కష్టపడి పని చేసిన కార్యకర్తలకు తప్పక గుర్తింపు ఉంటుందని, శుక్రవారం గాంధీభవన్లో జరిగిన పీఏసీ సమావేశంలో కార్యకర్తలకు తగిన గుర్తింపు ఇచ్చే విషయాన్ని జాతీయ అధ్యక్షులు మల్లికార్జున ఖర్గే,కేసి వేణుగోపాల్, సీఎం రేవంత్ రెడ్డి తదితర పెద్దలకు వివరించినట్లు టీపీసీసీ ప్రచార కమిటీ చైర్మన్, మాజీ ఎంపీ మధుయాష్కి గౌడ్ పేర్కొన్నారు.
హయత్ నగర్ టీ- నగర్ కాలనీలో ఎల్బీనగర్ నియోజకవర్గ కార్యకర్తలతో శనివారం ఆయన సమావేశమయ్యారు.శుక్రవారం ఎల్బీ స్టేడియంలో జరిగిన గ్రామ,వార్డు,డివిజన్ స్థాయి కార్యకర్తలతో సమ్మేళనం (సామాజిక న్యాయ సమరభేరి సభ)కుఎల్బీనగర్ నియోజకవర్గం నుంచి భారీగా తరలివచ్చి విజయవంతం చేసినందుకు కార్యకర్తలు,నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు. ఇలాగే ఐక్యమత్యంతో పార్టీ అభివృద్ధికి కృషి చేయాలని పేర్కొన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ప్రభుత్వం వచ్చి ఏడాదిన్నర గడిచినా కార్యకర్తలకు పదవుల కేటాయింపులు ఆలస్యంపై కార్యకర్తల మనోవేదనను పీఏసీ సమావేశంలో అధిష్టానం దృష్టికి తీసుకు వెళ్లినట్టు వివరించారు. త్వరలోనే సానుకూల నిర్ణయాలు వస్తాయని వివరించారు. కార్యకర్తలకు గుర్తింపు, వారి కష్టనష్టాల్లో భాగస్వామ్యం అవుతానని పేర్కొన్నారు.గత ప్రభుత్వం కాంగ్రెస్ కార్యకర్తలపై అక్రమంగా బనాయించిన కేసులను కూడా తొలగింపచేసే విషయం పైన చర్చించినట్లు పేర్కొన్నారు.

## ఎన్ రామచందర్ రావు కు శుభాకాంక్షలు తెలిపిన కార్పొరేటర్ పవన్..

**ప్రజావినికిడి,(కొత్తపేట):**శనివారం రోజు భారతీయ జనతా పార్టీ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడుగా బాధ్యతలు చేపట్టబోతున్న సందర్భంగా గన్ పార్క్ వద్ద తెలంగాణ రాష్ట్ర అమరవీరుల స్థూపానికి నివాళులు అర్పించిన ఎన్ రామచందర్ రావుఅనంతరం వారు నిర్వహించిన ర్యాలీలో కొత్తపేట డివిజన్ కార్పొరేటర్ నాయికోటి పవన్ కుమార్ రామచందర్ రావుకు శుభాకాంక్షలు తెలియజేశారు.



## జలమండలి ప్రధాన కార్యాలయం ఖైరతాబాద్ లో యం డి అశోక్ రెడ్డి నీ కలిసిన కొత్తపేట డివిజన్ కార్పొరేటర్ నాయికోటి పవన్



**ప్రజావినికిడి,(కొత్తపేట):కొత్తపేట** డివిజన్ లో వున్నటువంటి డ్రైనేజ్ సమస్యలను వివరించి వినతి పత్రాన్ని అందజేసారు. కొత్తపేట డివిజన్ లో శ్రీ శంకర్ కాలనీ,భరత్ నగర్ ఫేస్ 2, శివగంగ కాలనీ,మారుతి నగర్, మోహన్ నగర్ విలేజ్, నాగేశ్వర్ నగర్ కాలనీ అలాగే వివిధ కాలనీలలో డ్రైనేజ్ సమస్యలు ఎక్కువగా నెలకొన్నాయని తెలియజేశారు. కాలనీలలో పాత డ్రైనేజీ లైన్ కావడం వల్ల నిరంతరం డ్రైనేజ్ మురుగు నీరు పొంగి రోడ్లపైన పారుతుండటంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారనీ ఎండి అశోక్ రెడ్డి కి తెలియజేశారు. వెంటనే ప్రజల అవసరాల మేరకు నూతన డ్రైనేజ్ లైన్ ఏర్పాటు చేయించాలని కోరడం జరిగింది. కొత్తపేట డివిజన్ పరిధిలో చాలా కాలనీలలో డ్రైనేజ్ మ్యాన్ హెూల్స్ అన్ని పడైపోయాయని వాటి వల్ల మురుగు నీరు అంత త్రాగు నీటిలో కలుషితం అవుతుందని దాని వల్ల ప్రజలు అనారోగ్య బారిన పడి ఇబ్బందులు పడుతున్నారని అన్నారు.వెంటనే మురుగు నీటి సమస్యలు లేకుండా చూడాలని డ్రైనేజ్ మ్యాన్ హెూల్స్ అన్ని మరమ్మత్తులు చేయించాలని కోరారు.వారు వెంటనే స్పందించి కొత్తపేట డివిజన్ పరిధిలో ఉన్నటువంటి డ్రైనేజ్ సమస్యలన్నీ పరిశీలించి పరిష్కరిస్తామని జలమండలి ఎండి అశోక్ రెడ్డి తెలియజేశారు.

## హాస్పిటల్ నుంచి డిశ్చార్జ్ అయిన కేసీఆర్..

**కేసీఆర్ ను కలిసిన మాజీ మంత్రి నిరంజన్ రెడ్డి,ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి,మాజీ ఎమ్మెల్యేలు..**



**ప్రజావినికిడి,(హైదరాబాద్):**స్వల్ప అస్వస్థత కారణంగా,గురువారం నాడు యశోద దవాఖానాలో అడ్మిట్ అయిన మాజీ ముఖ్యమంత్రి,బీఆర్ఎస్ అధినేత కేసీఆర్, వైద్యుల సలహామేరకు శనివారం రోజు డిశ్చార్జి అయ్యారు.ఈ సందర్భంగా నంది నగర్ లోని మాజీ ముఖ్యమంత్రి బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ నివాసంలో కెసిఆర్ ని కలిసిన మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి,ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి,మాజీ ఎమ్మెల్యేలు రావుల చంద్రశేఖర్,జైపాల్ యాదవ్,గువ్వల బాల్ రాజ్,తదితరులు కేసీఆర్ ని కలిశారు.



# అందరికీ అండగా ఉంటా..

**షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్..**

**ఫరూక్ నగర్ మాజీ జెడ్పిటిసి వెంకటరామిరెడ్డి ఇంట్లో తేనీటి విందు.**

**"ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్" ను సన్మానించిన వెంకటరాంరెడ్డి కుటుంబ సభ్యులు..**



**ప్రజావినికిడి,(షాద్ నగర్):**పార్టీ కార్యకర్తలు అందరూ తన కుటుంబ సభ్యులతో సమానమని ఏ అవసరం ఉన్న తాను వారికి అండగా నిలుస్తామని షాద్ నగర్ ఎమ్మెల్యే రాష్ట్ర ప్రభుత్వ రంగ సంస్థల చైర్మన్ వీర్లపల్లి శంకర్ అన్నారు.ఫరూక్ నగర్ మాజీ జెడ్పిటిసి కాంగ్రెస్ నాయకులు పి. వెంకట్రామిరెడ్డి స్వగృహంలో తేనెటి విందులో పాల్గొన్నారు. ఈ సందర్భంగా వెంకట్రామిరెడ్డి కుటుంబ సభ్యులు మాజీ ఎంపీటీసీ రజిత తదితరులు ఎమ్మెల్యేను సన్మానించారు.ఈ సందర్భంగా కాసేపు కాంగ్రెస్ నాయకులతో కలిసి వెంకటరామిరెడ్డి తో భవిష్యత్ కార్యాచరణ ప్రణాళిక చర్చలు జరిపారు. కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి గ్రామస్థాయిలో మండల వ్యాప్తంగా పెద్ద ఎత్తున పటిష్టం చేసే విధంగా నాయకులతో కలిసి మతనాలు జరిపారు. వెంకట రాంరెడ్డితో ఆయన మాట్లాడుతూ ప్రతి కార్యకర్తకు అండగా నిలబడాలని కాంగ్రెస్ పార్టీ అదేవిధంగా ప్రభుత్వం అండగా ఉంటుందని ఇలాంటి అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలపై కార్యకర్తలు నాయకులు సమిష్టిగా ముందడుగు వేయాలని ఎమ్మెల్యే శంకర్ సూచించారు. ఎమ్మెల్యే వెంట మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ మహమ్మద్ అలీ ఖాన్ బాబర్, చెన్నయ్య,మాజీ మున్సిపల్ చైర్మన్ విశ్వం,అసద్ ముక్తార్ అలీ,తిరుపతి రెడ్డి, విజయకుమార్ రెడ్డి, పెంటయ్య, రఘునాయక్ ఇబ్రహీం, ముబారక్ ఖాన్,మాజీ కౌన్సిలర్ సర్వర్ పాష, అందె మోహన్, మసూద్ ఖాన్, పులిమామిడి రాజేష్ జాంగారి రవి,పులి మామిడి శ్రీశైలం, సింగపాగ అనిల్, దిలీప్,మాదాసి కురువ అధ్యక్షులు విఠలయ్య, లక్ష్మీనారాయణ గౌడ్, ఆవ శివకుమార్, నల్లమోని శ్రీధర్, లంకాల రాఘవేందర్



రెడ్డి,మంగ మధు, మంగ అశోక్,నీరటి వాసు,చెన్నయ్య గౌడ్, తుపాకుల శేఖర్, లింగారెడ్డిగూడెం అశోక్,సీతారాములు తదితరులు పాల్గొన్నారు..

# పరిశ్రమల వల్ల ప్రజా ప్రయోజనం ఏమిటి..?

**షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్**

**ప్రమాణాల గురించి ఎందుకు పట్టించుకోరు..**

**కార్మికుల జీవితాలతో ఆడుకుంటున్నారా..**

**తనిఖీలు ముమ్మరం చేయండి..**

**పరిశ్రమల్లో ప్రమాదాలు నివారించండి..**

**నేను ఎవరిపైనా రాజకీయ ఒత్తిడి తేను..**

**మీరు డబ్బులకు ఆశ పడకండి..**

**కాలుష్య రహిత షాద్ నగర్ కు సహకరించండి..**

**పారిశ్రామిక అధికారులతో షాద్ నగర్ ఎమ్మెల్యే శంకర్ సమీక్ష సమావేశం..**



**ప్రజావినికిడి,(షాద్ నగర్):**పరిశ్రమలు ప్రమాదాలకు నిలయంగా మారుతున్నాయి పొట్ట చేత పట్టుకొని వివిధ రాష్ట్రాల నుంచి వచ్చిన కార్మికుల బతుకులను బలి చేస్తున్నాయి. మరోవైపు పరిసర గ్రామాల రైతు రైతాంగం కాలుష్య సమస్యలతో తల్లడిల్లుతున్నారు. పచ్చని పంటలను నష్టపోతున్నారు. ఇలాంటి నష్టాలు జరుగుతున్నప్పుడు పరిశ్రమలు ఉండి ప్రయోజనం ఏమిటి..? ఇకనైనా ముందుకు కదలండి..తనిఖీల ద్వారా పరిశ్రమలు ప్రమాణాలు పాటించేలా చర్యలు తీసుకోండి.ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ అధికారులకు సూచించారు.షాద్ నగర్ పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో పరిశ్రమల అధికారులతో సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. పరిశ్రమల జనరల్ మేనేజర్ యాదయ్య, కాలుష్య నివారణ మండలి ఏఈ షజీనా, పరిశ్రమల ఇన్స్పెక్టర్ జంగయ్య తదితరులు పాల్గొన్న ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే పలు అంశాలపై మాట్లాడారు.షాద్ నగర్ నియోజకవర్గ వ్యాప్తంగా 370 పరిశ్రమలు ఉన్నాయని నియోజకవర్గంలో 124 ప్రమాదకరమైన పెద్ద పరిశ్రమలు,65 చిన్న ప్రమాదాలకు ఆస్కారం ఉండే పరిశ్రమలు ఉన్నాయని తెలుసుకున్నారు. అదేవిధంగా 181 సాధారణ పరిశ్రమలు ఉన్నాయని అధికారులు వివరించారు.కాగా తరచు పరిశ్రమలలో భారీ ప్రమాదాలు జరగడం కార్మికులు మృత్యువాత పడటం జరుగుతున్న అంశంపై ఎమ్మెల్యే ఆవేదన వ్యక్తం చేశారు. ఇలాంటివి పునరావృతం కాకుండా చూడాలని ఆయన పేర్కొన్నారు. గతంలో స్టీమ్ కోర్, సౌత్ గ్లాస్ కంపెనీ, వినాయక స్టీల్,ఇంకా అనేక మండలంలో ఉన్న ప్రమాదకర పరిశ్రమల్లో ఫెర్నస్ పేలి ఎంతోమంది మృత్యువాత పడ్డారని గుర్తు చేశారు.ఆయా పరిశ్రమల యాజమాన్యాల నిర్వహణ నిర్లక్ష్యం దీనికి కారణమని ఇలాంటి సమయాల్లో అధికారులు తనిఖీలు చేసి ఉంటే ఇలాంటి ప్రమాదాలు చేసుకునేవి కావాలని ఎమ్మెల్యే వారికి సూచించారు.

ఎమ్మెల్యే ఏమన్నారంటే..పరిశ్రమలు ప్రమాణాలు పాటించకపోవడం వల్లనే తరచూ ప్రమాదాలు జరుగుతున్నాయి. వీటిపై మీరు ఎందుకు స్పందించడం లేదు.. ఇకనైనా స్పందించండి. నేను ఎలాంటి ఒత్తిడికి లొంగను..మీరు కూడా డబ్బులకు ఆశపడకండి.ప్రజలు చనిపోతున్నారు. మానవత్వంతో ఆలోచించండి. పరిశ్రమలు ప్రమాదరహితంగా ఉండేలా చర్యలు తీసుకోండి. ఇన్ని పరిశ్రమలు ఉన్నప్పటికీ ఒక్కసారి కూడా తనిఖీ జరిగినట్లు రుజువులు లేవు.అసలు మీరు ఉన్నారా.. లేరా.. అర్థం కాని పరిస్థితి ఉంది. ప్రజల్లో కూడా ఇదే భావన కనిపిస్తుంది. ఇకనైనా మారండి. కార్మికుల జీవితాలతో చెలగాటం ఆడొద్దు. ఇలాగే వదిలేస్తే ఎన్నో జీవితాలు కాలగర్భంలో కలిసిపోతాయి.ఈ ప్రమాదాల పరంపరకు ఇకనైనా చరమగీతం పాడుదాం.నేను డబ్బులు తినేవాడిని కాదు తప్పులు చేసే యాజమాన్యాన్ని వదిలేసే ప్రసక్తి ఉండదు.మీరు కూడా చిత్తశుద్ధితో నిబద్ధతగా ఉండండి ఎవరైనా రాజకీయ నాయకులు నా పేరు చెప్పి ఒత్తిడి తీసుకువచ్చిన తన దృష్టికి తీసుకురావాలని ఎవరికి ఏ లాలూచీ అవసరం లేదని ఎమ్మెల్యే శంకర్ తేల్చి చెప్పారు.

# ప్రతి రెవెన్యూ గ్రామానికి గ్రామ పరిపాలనాధికారులు

**విఆర్వో లకు,మరో అవకాశం..**

**రెవెన్యూ ఉద్యోగ సంఘాలతో రెవెన్యూశాఖ మంత్రి పొంగులేటి భేటీ**



**ప్రజావినికిడి (హైదరాబాద్):**
గ్రామాల్లో రెవెన్యూ వ్యవస్థను బలోపేతం చేయాలన్న లక్ష్యంతో ప్రతి రెవెన్యూ గ్రామానికి ఒక గ్రామ పరిపాలన అధికారి ( జీపీవో) ను నియమిస్తున్నామని రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్,సమాచార పౌరసంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి తెలిపారు.

ఇందుకోసం గతంలో విఆర్వో ,విఎవో గా పనిచేసినవారికి జీపీవోలుగా అవకాశం కల్పించడానికి ప్రత్యేక పరీక్ష నిర్వహించడం జరిగింది. ఇందులో 3,454 మంది అర్హత సాధించారని తెలిపారు. రెవెన్యూ ఉద్యోగ సంఘాల విజ్ఞప్తి మేరకు విఆర్వో,విఎవో లకు మరో అవకాశం కల్పించి ఇందుకు సంబంధించి అర్హత పరీక్ష త్వరలో నిర్వహించాలని నిర్ణయించినట్లు వెల్లడించారు.శనివారం నాడు డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ సచివాలయంలో రెవెన్యూ కార్యదర్శి డి ఎస్ లోకేష్ కుమార్తో కలిసి రెవెన్యూ సంఘాలతో సమావేశమై ప్రతి రెవెన్యూ గ్రామానికి రెవెన్యూ అధికారిని నియమించడంపై సుదీర్ఘంగా చర్చించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ,గత ప్రభుత్వం రెవెన్యూ వ్యవస్థను చిన్నాభిన్నం చేసిందని విఆర్వో విఎవో వ్యవస్థను రద్దు చేసి సామాన్యులకు రెవెన్యూ సేవలను దూరం చేసిందన్నారు.రాష్ట్రంలో భూ సమస్యల పరిష్కారం లక్ష్యంగా భూ భారతి చట్టాన్ని తీసుకురావడం జరిగిందని, అదేవిధంగా సామాన్య ప్రజలకు రెవెన్యూ సేవలను చేరువ చేయడానికి ప్రజా కోణంలో నిర్ణయాలు తీసుకొని గ్రామ పాలనా అధికారుల ఏర్పాటుకు శ్రీకారం చుట్టామన్నారు.
మీ అందరి సహకారంతో రెవెన్యూ సదస్సులు విజయవంతమయ్యాయని సంతృప్తి వ్యక్తం చేశారు.భూ భారతి ఫలితాలు ప్రతి పేదవాడికి చేరేలా చట్టం అమలుకు క్షేత్రస్థాయిలో పనిచేయాలని కోరారు. పదవులు శాశ్వతం కాదని పదవిలో ఉన్నప్పుడు తీసుకున్న సంస్కరణలు విధాన పరమైన నిర్ణయాలు పదిమందికి మేలు జరిగేలా ఉండాలన్నారు.



సమావేశంలో తెలంగాణ ఎంప్లాయిస్ సర్వీసెస్ అసోసియేషన్ అధ్యక్ష , ప్రధాన కార్యదర్శులు వంగా రవీందర్ రెడ్డి, కె. గౌతమ్ కుమార్, తెలంగాణ డిప్యూటీ కలెక్టర్స్ అసోసియేషన్ అధ్యక్ష ,ప్రధాన కార్యదర్శులు వి. లచ్చిరెడ్డి,కె. రామకృష్ణ,తెలంగాణ తహశీల్దార్స్ అసోసియేషన్ అధ్యక్షుడు కె. రాములు,తెలంగాణ రెవెన్యూ సర్వీసెస్ అసోసియేషన్ అధ్యక్ష, ప్రధాన [illegible] బి.రామ్‌రెడ్డి,వి.భిక్షం, ట్రెసా అసోసియేట్ అధ్యక్షులు పి.రాజ్ కుమార్, ఉపాధ్యక్షులు నిరంజన్, రాష్ట్ర నాయకులు రమణరెడ్డి, రామకృష్ణా రెడ్డి, తెలంగాణ రెవెన్యూ సర్వీసెస్ అసోసియేషన్ సిసిఎల్ఎ యూనిట్ అధ్యక్ష ,ప్రధాన కార్యదర్శులు ఆర్. రాంబాబు,క్రిష్ణచైతన్య, తెలంగాణ గ్రామ పాలన ఆఫీసర్స్ అసోసియేషన్ అధ్యక్ష , ప్రధాన కార్యదర్శులు జి.ఉపేందర్ రావు. లక్ష్మీ నరసింహ తదితరులు పాల్గొన్నారు.

# మహారాష్ట్ర రాజకీయాల్లో కీలక పరిణామం

**ఒకేవేదికను పంచుకున్న థాక్రే సోదరులు**

**దాదాపు 20 ఏళ్ల తరవాత ఒక్కటైన వేళ**

**ఇక కలిసే సాగుతామని ఇద్దరూ ప్రకటన**

ముంబై,**జులై 5ప్రజావినికిడి**
మహారాష్ట్ర రాజకీయాల్లో కీలక పరిణామం చోటు చేసుకుంది. థాక్రే సోదరులు ఉద్ధవ్ థాక్రే, రాజ్ థాక్రే మళ్లీ కలిశారు. దాదాపు 20 ఏళ్ల తర్వాత ఒకే వేదిక పంచుకున్నారు. ఇకపై ఇద్దరం కలిసే ఉంటామని ఈ సందర్భంగా సోదరులు స్పష్టం చేశారు. దాదాపు 20 ఏళ్ల తర్వాత విడిపోయిన అన్నదమ్ములు ఉద్ధవ్ ఠాక్రే, రాజ్ ఠాక్రే శనివారంనాడు ఒకే వేదకను పంచుకోవడం మహారాష్ట్ర రాజకీయాల్లో కీలక పరిణామంగా మారింది. కుటుంబ సమేతంగా ఈ ఇరువురు నేతలు పాల్గొన్నారు. తమను ఒకచోట చేర్చడం ఎవరికీ సాధ్యం కాలేదని, బాల్ ఠాక్రే సైతం చేయలేకపోయిన పనిని మహారాష్ట్ర ముఖ్యమంత్రి దేవేంద్ర ఫడ్నవిస్ రాష్ట్రానికి వ్యతిరేకంగా నిర్ణయం తీసుకోవడం ద్వారా చేశారని రాజ్ ఠాక్రే ఈ సందర్భంగా వ్యాఖ్యానించడం ఆసక్తిగా మారింది.



త్రిభాషా విధానం అమలుకు సంబంధించిన ఉత్తర్వులను మహారాష్ట్ర ప్రభుత్వం ఇటీవలే ఉపసంహరించు కున్న విషయం తెలిసిందే. ఈ సందర్భంగా ఇవాళ ముంబైలో 'వాయిస్ ఆఫ్ మరాఠీ' కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి శివసేన చీఫ్ ఉద్ధవ్ థాక్రే, మహారాష్ట్ర నవ నిర్మాణ సేన చీఫ్ రాజ్ థాక్రే ఇద్దరూ కలిసి హాజరయ్యారు. ఈ సందర్భంగా ఇద్దరూ ఆప్యాయంగా మాట్లాడుకున్నారు. 2005లో విడిపోయిన ఈ ఇద్దరు అన్నదమ్ములు 20 ఏళ్ల తర్వాత ఇప్పుడు మళ్లీ కలుసుకోవడం మహా రాజకీయాల్లో ఆసక్తికరంగా మారింది. అన్నదమ్ముల కలయికపై ఇరు పార్టీల కార్యకర్తలు హర్షం వ్యక్తం చేస్తున్నారు.మరోవైపు మహారాష్ట్ర ముఖ్యమంత్రి దేవేంద్ర ఫడ్నవీస్ వల్లే తాము కలిశామని రాజ్ థాక్రే వ్యాఖ్యానించారు. సీఎం రాష్ట్రానికి వ్యతిరేకంగా తీసుకున్న నిర్ణయమే తమని కలిపిందన్నారు. అనుకోకుండానే ఒకే వేదికపై చేర్చారని పేర్కొన్నారు. ఈ సందర్భంగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలపై థాక్రే సోదరులు తీవ్ర స్థాయిలో విమర్శలు గుప్పించారు. రాష్ట్ర ప్రయోజనాల కోసం ఇకపై తామిద్దరం ఒక్కటిగా ఉంటామని ఈ సందర్భంగా స్పష్టం చేశారు. కాగా, అన్నదమ్ములిద్దరూ చివరి సారిగా 2005లో ఒకేవేదికపై కనిపించారు. ఆ తర్వాత శివసేనలో గొడవల కారణంగా రాజ్ థాక్రే పార్టీ వీడారు. 2006 మార్చి 9వ తేదీన సొంతంగా మహారాష్ట్ర నవ నిర్మాణ సేనను స్థాపించారు.కాగా, రాజ్ వ్యాఖ్యలపై దేవేంద్ర ఫడ్నవిస్ తొలిసారి స్పందించారు. ఠాక్రే కజిన్లను కలిపానంటూ తనకు క్రెడిట్ ఇవ్వడంపై ఫడ్నవిస్ థాంక్స్ చెప్పారు.

# ఆదాయ సమానత్వంలో భారత్ సత్తా...

## ప్రపంచంలోనే 4వ స్థానం!

**జులై 5ప్రజావినికిడి**

ఆదాయ సమానత్వం విషయంలో భారతదేశం ప్రపంచంలోనే ఒక ఆదర్శవంతమైన దేశంగా నిలుస్తోంది. ప్రపంచ బ్యాంకు విడుదల చేసిన తాజా గణాంకాల ప్రకారం, ఆదాయ పంపిణీలో అసమానతలను కొలిచే 'గిని సూచీ'లో భారత్ అద్భుతమైన ప్రగతి సాధించి, ప్రపంచంలోనే 4వ స్థానంలో నిలిచింది. స్లోవాక్ రిపబ్లిక్, స్లోవేనియా, బెలారస్ మాత్రమే భారత్ కంటే ముందున్నాయి. అమెరికా, చైనాతో పాటు జీ7, జీ20 కూటమిలోని అన్ని అగ్ర దేశాలను భారత్ వెనక్కి నెట్టడం విశేషం.ప్రపంచ బ్యాంకు నివేదిక ప్రకారం, భారత్ 'గిని సూచీ' స్కోరు 25.5గా నమోదైంది. ఇదే సమయంలో చైనా (35.7), అమెరికా (41.8) వంటి దేశాలు భారత్ కంటే చాలా వెనుకబడి ఉన్నాయి. 2011లో 28.8గా ఉన్న 'గిని' స్కోరు ఇప్పుడు



గణనీయంగా మెరుగుపడటం, దేశ ఆర్థిక ప్రగతి ఫలాలు ప్రజలందరికీ సమానంగా అందుతున్నాయనడానికి నిదర్శనమని సాంఘిక సంక్షేమ శాఖ ఒక ప్రకటనలో పేర్కొంది.ఈ ఘనత వెనుక దేశంలో పేదరికాన్ని తగ్గించేందుకు ప్రభుత్వం తీసుకుంటున్న స్థిరమైన విధానాలే ప్రధాన కారణమని ప్రపంచ బ్యాంకు తన నివేదికలో స్పష్టం చేసింది. 2011 నుంచి 2023 మధ్య కాలంలో దేశంలో సుమారు 17.1 కోట్ల మంది తీవ్ర పేదరికం నుంచి బయటపడ్డారని తెలిపింది. ఇదే సమయంలో, రోజుకు 2.15 డాలర్ల ఆదాయాన్ని ప్రామాణికంగా తీసుకుంటే, దేశంలో పేదరికపు రేటు 16.2 శాతం నుంచి కేవలం 2.3 శాతానికి పడిపోయింది.ప్రధాన మంత్రి జన్ ధన్ యోజన ద్వారా 55 కోట్లకు పైగా బ్యాంకు ఖాతాలు తెరవడం, ఆధార్ ద్వారా 142 కోట్ల మందికి ప్రత్యక్ష నగదు బదిలీ (డీబీటీ) సేవలు అందించడం వంటి కార్యక్రమాలు ఈ మార్పునకు దోహదపడ్డాయి. డీబీటీ ద్వారా మార్చి 2023 నాటికి రూ.3.48 లక్షల కోట్లు ఆదా అయినట్లు నివేదిక వెల్లడించింది. వీటితో పాటు, ఆయుష్మాన్ భారత్ కింద 41 కోట్ల మందికి ఆరోగ్య రక్షణ, పీఎం గరీబ్ కల్యాణ్ అన్న యోజన ద్వారా 80 కోట్ల మందికి ఆహార భద్రత కల్పించడం వంటి పథకాలు కూడా ఆదాయ సమానత్వాన్ని పెంచడంలో కీలక పాత్ర పోషించాయి.

# నకిలీ హెల్మెట్లపై కేంద్రం ఉక్కుపాదం..

## కఠిన చర్యలు తీసుకోవాలంటూ రాష్ట్రాలకు ఆదేశం!

**నాణ్యతలేని హెల్మెట్ల తయారీ, అమ్మకాలపై కేంద్రం కఠిన వైఖరి**

**కఠిన చర్యలు తీసుకోవాలని రాష్ట్ర ప్రభుత్వాలకు స్పష్టమైన ఆదేశాలు**

**బీఐఎస్ సర్టిఫైడ్ హెల్మెట్లనే వాడాలని వినియోగదారులకు విజ్ఞప్తి**

**గత ఏడాది 30కి పైగా దాడులు, వేల సంఖ్యలో నకిలీ హెల్మెట్ల స్వాధీనం**

**దేశవ్యాప్త తనిఖీల కోసం కలెక్టర్లు, పోలీసులకు ప్రత్యేక సూచనలు**

**జులై 5ప్రజావినికిడి**

ద్విచక్ర వాహనదారుల భద్రతను దృష్టిలో ఉంచుకుని కేంద్ర ప్రభుత్వం ఒక కీలక నిర్ణయం తీసుకుంది. దేశవ్యాప్తంగా నాణ్యతా ప్రమాణాలు పాటించకుండా తయారవుతున్న, అమ్ముడవుతున్న హెల్మెట్లపై ఉక్కుపాదం మోపింది. అటువంటి హెల్మెట్లను తయారుచేసే సంస్థలు, విక్రయించే రిటైలర్లపై కఠిన చర్యలు తీసుకోవాలని రాష్ట్ర ప్రభుత్వాలను ఆదేశించింది. ఐఎస్ఐ మార్క్ ఉన్న, బ్యూరో ఆఫ్ ఇండియన్ స్టాండర్డ్స్ (బీఐఎస్) సర్టిఫికేషన్ పొందిన




హెల్మెట్లను మాత్రమే వినియోగించాలని ప్రజలకు కేంద్ర వినియోగదారుల వ్యవహారాల శాఖ శనివారం ఒక ప్రకటనలో స్పష్టం చేసింది.

దేశంలో 21 కోట్లకు పైగా ద్విచక్ర వాహనాలు ఉన్నాయని, రైడర్ల భద్రత అత్యంత ముఖ్యమని ప్రభుత్వం పేర్కొంది. మోటారు వాహనాల చట్టం-1988 ప్రకారం హెల్మెట్ ధరించడం తప్పనిసరి అని గుర్తుచేసింది. రోడ్ల పక్కన అమ్మే నాణ్యత లేని హెల్మెట్ల వల్ల ప్రమాద సమయంలో ప్రాణాలకు తీవ్ర ముప్పు వాటిల్లుతోందని ఆందోళన వ్యక్తం చేసింది. నాణ్యమైన హెల్మెట్ల వాడకం ద్వారా తలకు తీవ్ర గాయాలయ్యే ప్రమాదాలు తగ్గుతున్నప్పటికీ, ఈ విషయంలో ఇంకా చాలా చేయాల్సి ఉందని నిపుణులు చెబుతున్నారు. హెల్మెట్ల నాణ్యతను నిర్ధారించేందుకు 2021లోనే కేంద్రం ఒక క్వాలిటీ కంట్రోల్ ఆర్డర్‌ను అమల్లోకి తెచ్చింది. దీని ప్రకారం, బీఐఎస్ ప్రమాణాలకు అనుగుణంగా ఉన్న ఐఎస్ఐ మార్క్ హెల్మెట్లను మాత్రమే విక్రయించాలి. ప్రస్తుతం దేశవ్యాప్తంగా 176 సంస్థలకు మాత్రమే నాణ్యమైన హెల్మెట్లు తయారు చేయడానికి బీఐఎస్ లైసెన్సులు ఉన్నాయి. నిబంధనల అమలును పర్యవేక్షించడానికి బీఐఎస్ అధికారులు నిరంతరం ఫ్యాక్టరీలు, మార్కెట్లలో తనిఖీలు నిర్వహిస్తున్నారు. గత ఆర్థిక సంవత్సరంలో 500కు పైగా హెల్మెట్ నమూనాలను పరీక్షించగా, బీఐఎస్ మార్క్‌ను దుర్వినియోగం చేస్తున్న వారిపై 30కి పైగా సోదాలు నిర్వహించి, హెల్మెట్లను స్వాధీనం చేసుకున్నారు. ఒక్క ఢిల్లీలోనే లైసెన్సులు రద్దయిన 9 సంస్థల నుంచి 2,500కు పైగా నాణ్యత లేని హెల్మెట్లను అధికారులు సీజ్ చేశారు. ఈ అంశంపై దేశవ్యాప్తంగా ప్రత్యేక డ్రైవ్ నిర్వహించి, నిబంధనలు ఉల్లంఘించే వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్లు, పోలీసు యంత్రాంగానికి కేంద్రం ఇప్పటికే లేఖలు రాసింది.

# ట్రంప్‌కు మోదీ తలొగ్గుతారు..
# గోయల్ గుండెలు బాదుకుంటారు: రాహుల్

**జులై 5ప్రజావినికిడి** అమెరికాతో వాణిజ్య ఒప్పందం విషయంలో ప్రధాని నరేంద్ర మోదీ ప్రభుత్వంపై కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ తీవ్ర స్థాయిలో విమర్శలు గుప్పించారు. అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ విధించిన సుంకాలకు ప్రధాని మోదీ తలొగ్గుతారని, ఈ విషయంలో కేంద్ర మంత్రి పీయూష్ గోయల్ గుండెలు బాదుకోవడం తప్ప ఏమీ చేయలేరని ఆయన వ్యాఖ్యానించారు. తన మాటలను రాసిపెట్టుకోవాలంటూ సవాల్ విసిరారు.మూడు నెలల క్రితం భారత్‌పై అమెరికా 26 శాతం సుంకాలు విధిస్తున్నట్లు ప్రకటించిన సంగతి తెలిసిందే. ఈ సుంకాల సస్పెన్షన్ గడువు జులై 9తో ముగియనుండటంతో ఆలోగా ఓ వాణిజ్య ఒప్పందాన్ని కుదుర్చుకునేందుకు ఇరు దేశాలు ప్రయత్నిస్తున్నాయి. ఈ నేపథ్యంలోనే రాహుల్ గాంధీ చేసిన వ్యాఖ్యలు రాజకీయంగా ప్రాధాన్యం సంతరించుకున్నాయి.ఈ విమర్శలపై కేంద్ర వాణిజ్య శాఖ మంత్రి పీయూష్ గోయల్ స్పందించారు. అంతర్జాతీయ వాణిజ్య ఒప్పందాల విషయంలో భారత్ పటిష్ఠమైన విధానాలను అనుసరిస్తోందని స్పష్టం చేశారు. గడువులను చూసి కీలక ఒప్పందాలపై తొందరపడబోమని, ఇరు దేశాలకూ ప్రయోజనం చేకూరితేనే ముందుకెళ్తామని ఆయన తెలిపారు.ఈ ఒప్పందంలో భాగంగా వస్త్రాలు, ఆభరణాలు, రొయ్యలు, ప్లాస్టిక్స్ వంటి ఉత్పత్తులపై సుంకాల మినహాయింపును భారత్ కోరుతోంది. మరోవైపు ఎలక్ట్రిక్ వాహనాలు, పారిశ్రామిక వస్తువులు, పాడి ఉత్పత్తులపై సుంకాలు తగ్గించాలని అమెరికా డిమాండ్ చేస్తోంది. అయితే, పాడి, వ్యవసాయ ఉత్పత్తులపై సుంకాలు తగ్గిస్తే దేశీయ రైతుల ప్రయోజనాలు దెబ్బతింటాయనే ఆందోళనల నేపథ్యంలో ఆ డిమాండ్లకు భారత్ అంగీకరించడం లేదు. ఇప్పటికే చర్చల నిమిత్తం అమెరికా వెళ్లిన భారత బృందం తిరిగిరావడంతో జులై 9లోగా ఓ మధ్యంతర ఒప్పందం కుదిరే అవకాశం ఉందని సమాచారం.

# వారసత్వ ఆస్తి కేసులో సైఫ్‌కు చుక్కెదురు

**ఎనిమీ ప్రాపర్టీపై వేసిన కేసు కొట్టివేత**

భోపాల్,**జులై 5ప్రజావినికిడి**



దివంగత క్రికెటర్ పటౌడీ కుమారుడు బాలీవుడ్ నటుడు సైఫ్ అలీఖాన్‌కు మధ్యప్రదేశ్ హైకోర్టులో చుక్కెదురైంది. మధ్యప్రదేశ్‌లోని తన పూర్వీకుల ఆస్తులను ఎనిమీ ప్రాపర్టీగా పేర్కొనాలనే ప్రభుత్వ నిర్ణయాన్ని సవాలు చేస్తూ సైఫ్ అలీఖాన్ దాఖలు చేసిన పిటిషన్‌ను న్యాయస్థానం కొట్టి వేసింది. ఈ ఆస్తికి సంబంధించి ప్రభుత్వానికి హక్కులు సంక్రమిస్తాయి. ఎనిమీ ప్రాపర్టీ కింది ఇవి దఖలు పడ్డాయి. దీనిని సవాల్ చేస్తూ వేసిన పిటిషన్ తిరస్కరణకు గురయ్యింది. సైఫ్ కుటుంబానికి చెందిన రూ.15వేల కోట్ల ఆస్తులను ఎనిమీ ప్రాపర్టీగా నిర్ణయిస్తూ హైకోర్టు ఆదేశాలు జారీ చేసింది. అంతేకాకుండా ఈ విషయంపై మరోసారి విచారణ జరపాలని, ఏడాదిలోగా తుది నిర్ణయం తీసుకోవాలని ట్రయల్ కోర్టును ఆదేశించింది. తాజా పరిణామంతో ఆ ఆస్తుల యాజమాన్య హక్కులపై సందిగ్ధం నెలకొంది. భోపాల్‌లో సైఫ్ కుటు-ంబానికి అతడి నాన్నమ్మ సాజిదా సుల్తాన్ నుంచి పలు విలాసవంతమైన భవంతులు వారసత్వంగా వచ్చాయి. భోపాల్ చివరి నవాబు హమీదుల్లా ఖాన్ కుమార్తె సాజిదా. ఆయన పెద్ద కుమార్తె అబీదా సుల్తాన్ దేశ విభజన నేపథ్యంలో 1950లో పాకిస్థాన్‌కు వలస వెళ్లారు. సాజిదా ఇక్కడే నివసిస్తూ పటౌడీ నవాబు అయిన ఇఫ్తిఖర్ అలీఖాన్(సైఫ్ తా)ను వివాహమాడారు. సాజిదాకు ఆమె తండ్రి నుంచి వారసత్వంగా వచ్చిన ఆస్తులు కాలక్రమంలో ఆమె వారసులైన సైఫ్ కుటు-ంబానికి దక్కాయి. అయితే హమీదుల్లాకు చట్టబద్ధ వారసురాలు అబీదా మాత్రమే అని, ఆమె పాక్‌కు వలస వెళ్లినందువల్ల ఎనిమీ యాక్ట్ ప్రకారం ఆ ఆస్తులను కాందిశీకుల ఆస్తులుగా గుర్తిస్తున్నట్లు కస్టోడియన్ ఆఫ్ ఎనిమీ ప్రాపర్టీ కార్యాలయం 2015లో ప్రకటించింది. దీన్ని సవాలు చేస్తూ సైఫ్ కుటుంబసభ్యులు మధ్యప్రదేశ్ హైకోర్టులో పిటిషన్ వేశారు. తాజాగా దీనిని కోర్టు తిరస్కరించడంతో ఇక ఆశలు వదులుకోవాల్సిందే.

# భర్తలను పొట్టన పెట్టుకుంటున్న భార్యలు

**పరాయి మగాడి మోజులు హత్యలు**

**బాచుపపల్లిలో మరో ఘటన వెలుగులోకి**

హైదరాబాద్,**జులై 5ప్రజావినికిడి** ఈ మధ్య ప్రియుడి కోసం భార్యలు కట్టుకున్న భర్తలను క్రూరంగా హతమారుస్తున్న ఘటనలు వెలుగు చూస్తేనే ఉన్నాయి. తాజాగా అలాంటి ఓ ఘటన నారాయణపేట జిల్లా పరిధిలో చోటు- చేసుకుంది. ప్రియుడితో మాట్లాడొద్దని చెప్పినందుకు కట్టుకున్న భర్తని దారుణంగా హత్య చేసింది ఓ భార్య. భర్తను హత్య చేసి ఆత్మహత్యగా క్రియేట్ చేసింది. తాగిన మత్తులో ఉన్న భర్త ఛాతిపై కూర్చొని గొంతు నులిమి కిరాతకంగా చంపింది. కర్ణాటక సరిహద్దులోని నారాయణపేట జిల్లా(మండలం) కోటకొండ గ్రామానికి చెందిన అంజిల(32)కు ధన్వాడ మండలం రాంకిష్టయ్య పల్లి గ్రామానికి చెందిన
రాధతో పదేళ్ల కిందట వివాహం జరిగింది. వీరికి ఇద్దరు పిల్లలు. బతుకుదెరువు నిమిత్తం హైదరాబాద్‌లోని బాచుపల్లికి వచ్చారు. ఇక్కడే కూలీ పనులు చేస్తూ జీవనం సాగిస్తున్నారు. ఇంతలో రాధ ధన్వాడకు చెందిన ఓ యువకుడితో వివాహేతర బంధం పెట్టుకుంది. ఈ విషయం కాస్త అంజిలప్పకు తెలిసింది. దీంతో ఆ యువకుడితో మాట్లాడొద్దని అంజిలప్ప రాధను మందలించాడు. దీంతో భర్తను అడ్డుతొలగించుకోవాలని భార్య ప్లాన్ వేసింది. గత నెల 23న తాగిన మత్తులో ఉన్న భర్త అంజిలప్ప పడుకుని ఉండగా.. గొంతు నులిమి హత్య చేసింది.తన భర్త అకస్మాత్తుగా చనిపోయాడని అందరినీ నమ్మించింది. అంత్యక్రియల కోసం భర్త మృతదేహాన్ని గ్రామానికి తీసుకెళ్లింది. మృతదేహం గొంతుపై ఉన్న గాయాలు గమనించిన కుటుంబీకులు పోలీసులకు సమాచారం అందించారు. కేసు నమోదు చేసిన పోలీసులు మృతదేహానికి పోస్టుమార్టం నిర్వహించారు. పోస్టుమార్టంలో గొంతుపై ఒత్తిడి వేయడం వల్ల అంజిలప్ప మరణించినట్లు- తేలింది. దీంతో భార్యను అనుమానించిన పోలీసులు.. తమదైన రీతిలో విచారించారు. భర్తను తానే చంపినట్లు భార్య రాధ ఒప్పుకుంది. తన ప్రియుడితో మాట్లాడ వద్దని మందలించడం వల్లనే చంపానని చెప్పింది. ఆమెను అరెస్ట్ చేసిన బాచుపల్లి పోలీసులు రిమాండ్ కు తరలించారు.

-------------

# చదువుకుంటామన్న చిన్నారులకు అండ

**నెల్లూరు జిల్లా ఘటనపై మంత్రి లోకేశ్ హామీ**



అమరావతి,**జులై 5ప్రజావినికిడి :** చదువంటేనే అమ్మో అని భయపడిపోతున్న కాలంలో..మాకు చదువు చెప్పించండి సారూ! అంటూ నెల్లూరులో భిక్షాటన చేసే ఇద్దరు బాలురు అధికారులను బతిమాలిన సంఘటన ఐటీ-, విద్యాశాఖ మంత్రి నారా లోకష్ దృష్టికి వెళ్లింది. దీనిపై ఆయన వెంటనే ఎక్స్ వేదికగా స్పందించారు. నెల్లూరు విఆర్ స్కూలు వద్ద పెంచలయ్య, వెంకటేశ్వర్లు అనే ఇద్దరు చిన్నారులు తమకు చదువు చెప్పించాలని కమిషనర్‌ను ప్రాధేయపడటం నన్ను కదిలించింది. ఆ చిన్నారుల విద్యాభ్యాసానికి అవసరమైన అన్ని ఏర్పాట్లు- చేయాల్సిందిగా అక్కడి అధికారులను ఆదేశించాను. పేదరికం నుంచి బయటకు తెచ్చే ఒకే ఒక్క సాధనం విద్య. జీవితంలో ఉన్నత స్థానాలకు చేరుకోవాలన్న కసి, పట్టుదల ఉంటే ఎన్ని కష్టాలు ఎదురైనా లక్ష్యాన్ని చేరుకోవచ్చు. నెల్లూరులోని ఈ చిన్నారులు తమ కలలను సాకారం చేసుకునేందుకు అన్నివిధాల అండగా నిలుస్తాం అని పేర్కొన్నారు. అలాగే అంబేద్కర్ కోనసీమ జిల్లాకు చెందిన వెంకటరామ శ్రీకాంత్ అనే వ్యక్తికీ ఆపదలో అండగా నిలుస్తానని హామీ ఇచ్చారు.రోజు కూలీ చేసుకుంటూ బతికే శ్రీకాంత్ తీవ్ర అనారోగ్యంతో మంచం పట్టడంతో వాళ్ల కుటుంబ పరిస్థితి అగమ్యగోచరంగా మారింది. చికిత్సకు రూ.9 లక్షల వరకూ ఖర్చవుతుందని డాక్టర్లు చెప్పడంతో.. చివరి ప్రయత్నంగా తమ సమస్యను మంత్రి లోకేష్ దృష్టికి తీసుకెళ్లారు. ఇంటికి పెద్ద దిక్కుగా ఉన్న శ్రీకాంత్‌తో పాటు-, ఆయన తండ్రి కూడా అనారోగ్యంగా ఉన్నారని.. దయచేసి ఆదుకోవాలని ఎక్స్ వేదికగా ఓ యూజర్ చేసిన అభ్యర్థనకు చలించిపోయిన మంత్రి లోకేష్ స్పందించారు. వీలైనంత త్వరగా సాయం అందిస్తామని తెలిపారు.

-------------

# పనివేళలను సవరించిన తెలంగాణ ప్రభుత్వం

హైదరాబాద్,**జులై 5ప్రజావినికిడి** వాణిజ్య కేంద్రాల్లో ఉద్యోగుల పని వేళల పరిమితిని తెలంగాణ ప్రభుత్వం సవరించింది. రోజుకు 10 గంటల వరకు పని చేసేందుకు అనుమతిస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. వారంలో పని వేళలు 48 గంటలు మించరాదని స్పష్టం చేసింది. పరిమితి దాటితే ఓటీ వేతనం చెల్లించాలని ఉత్తర్వుల్లో పేర్కొంది. రోజులో 6 గంటల్లో కనీసం అరగంట విశ్రాంతి ఇవ్వాలని, విశ్రాంతితో కలిపి 12 గంటల కంటే ఎక్కువ పని చేయించరాదని ఆదేశించింది. ఈజ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్‌లో భాగంగా పని వేళలు సవరించినట్లు ప్రభుత్వం వెల్లడించింది.



# కన్నడ భాషపై మాట్లాడొద్దు..

## కమల్ హాసన్‌ను ఆదేశించిన కోర్టు

ప్రముఖ సినీ నటుడు, లోకనాయకుడు కమల్ హాసన్‌కు బెంగళూరు సివిల్ కోర్టులో ఎదురుదెబ్బ తగిలింది. కన్నడ భాష లేదా సంస్కృతి గౌరవానికి భంగం కలిగించేలా ఇకపై ఎలాంటి వ్యాఖ్యలు చేయవద్దని ఆయన్ను ఆదేశిస్తూ మధ్యంతర ఉత్తర్వులు జారీ చేసింది.
గత నెలలో తన 'థగ్ లైఫ్' సినిమా ప్రచార కార్యక్రమాల్లో భాగంగా కమల్ హాసన్ మాట్లాడుతూ "కన్నడ భాష తమిళం నుంచే పుట్టింది" అని వ్యాఖ్యానించారు. ఈ వ్యాఖ్యలు కర్ణాటకలో తీవ్ర దుమారాన్ని రేపాయి. పలు కన్నడ సంఘాలు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశాయి. కమల్ క్షమాపణ చెప్పడానికి నిరాకరించడంతో వివాదం మరింత ముదిరి, కర్ణాటకలో 'థగ్ లైఫ్' సినిమా విడుదల కూడా నిలిచిపోయింది. ఈ నేపథ్యంలో కన్నడ సాహిత్య పరిషత్ అధ్యక్షుడు మహేశ్ వూరాలా.. కమల్ వ్యాఖ్యలపై బెంగళూరు కోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. దీనిపై విచారణ చేపట్టిన అడిషనల్ సిటీ సివిల్ అండ్ సెషన్స్ జడ్జి ఎన్.ఆర్. మధు.. కన్నడ భాష, సాహిత్యం, భూమి, సంస్కృతికి వ్యతిరేకంగా ఎలాంటి ప్రకటనలు చేయకుండా కమల్‌పై ఆంక్షలు విధిస్తూ ఉత్తర్వులు ఇచ్చారు. అంతేగాక ఆగస్టు 30న జరగనున్న తదుపరి విచారణకు కమల్‌ను వ్యక్తిగతంగా హాజరుకావాలని ఆదేశిస్తూ సమన్లు కూడా జారీ చేశారు

# వెంకీ సినిమాలో ఛాన్స్ కొట్టేసిన నిధి ?

ఈ ఏడాది సంక్రాంతికి వస్తున్నాం మూవీతో బ్లాక్ బస్టర్ ను అందుకున్న వెంకటేష్ తన తర్వాతి సినిమాల విషయంలో ఎన్నో జాగ్రత్తలు తీసుకుంటున్నారు. సంక్రాంతి వస్తున్నాం సినిమాతో వచ్చిన సక్సెస్ ను కాపాడుకోవాలని ఏ కథ పడితే అది కాకుండా మంచి స్క్రిప్ట్ తో సినిమా చేయాలని చూస్తున్నారు విక్టరీ వెంకటేష్. వెంకీ తన తర్వాతి సినిమాను ఎవరితో చేస్తారనేది ఆసక్తికరంగా మారింది. ఈ నేపథ్యంలో మాటల మాంత్రికుడు త్రివిక్రమ్ దర్శకత్వంలో వెంకీ ఓ సినిమాను చేయబోతున్నట్టు ఇప్పటికే వార్తలొస్తున్న సంగతి తెలిసిందే. వీరి కాంబినేషన్ లో రానున్న సినిమాకు సంబంధించిన అధికారిక ప్రకటనైతే రాలేదు కానీ ఆల్రెడీ ఈ సినిమాకు సంబంధించిన వర్క్ వేగంగా జరుగుతున్నట్టు తెలుస్తోంది. ఇప్పటికే త్రివిక్రమ్ సినిమాకు కథను లాక్ చేసి ప్రీ ప్రొడక్షన్ వర్క్ కూడా పూర్తి చేశారని అంటున్నారు. ఈ సినిమాకు వెంకట రమణ కేరాఫ్ ఆనంద నిలయం అనే టైటిల్ ను అనుకుంటున్నారని కూడా వార్తలు వినిపిస్తున్నాయి. గతంలో వెంకీ నటించిన నువ్వు నాకు నచ్చావ్, మల్లీశ్వరి సినిమాలకు త్రివిక్రమ్ రైటర్ గా పని చేయగా ఆ రెండు సినిమాలూ మంచి హిట్లుగా నిలిచాయి. కానీ త్రివిక్రమ్ డైరెక్టర్ గా మారాక మాత్రం వీరిద్దరూ కలిసి పని చేసింది లేదు. ఇన్నేళ్లకు వీరిద్దరి కాంబోలో సినిమా రానుండటంతో ఈ కాంబినేషన్ పై అందరికీ భారీ అంచనాలున్నాయి. అయితే ఈ సినిమాకు సంబంధించి ఓ క్రేజీ న్యూస్ ఫిల్మ్ న్యూస్ సర్కిల్స్ లో వినిపిస్తోంది. వెంకీ- త్రివిక్రమ్ కాంబినేషన్ లో రానున్న సినిమాలో ఇద్దరు హీరోయిన్లు నటించనుండగా, అందులో ఇస్మార్ట్ బ్యూటీ నిధి అగర్వాల్ ఒక హీరోయిన్ గా ఫిక్స్ అయినట్టు సమాచారం. త్వరలో సినిమాను మొదలుపెట్టి 2026 సమ్మర్ కు రిలీజ్ చేయాలని మేకర్స్ ప్లాన్ చేస్తున్నట్టు తెలుస్తోంది. వెంకీ కెరీర్లో 77వ సినిమాగా తెరకెక్కుతున్న ఈ సినిమా ఎప్పుడొచ్చినా ఆడియన్స్ అంచనాలకు తగ్గట్టే ఉంటుందని భావిస్తున్నారు. కాగా నిధి అగర్వాల్ ప్రస్తుతం హరి హర వీరమల్లు, ది రాజా సాబ్ సినిమాల్లో నటిస్తున్న సంగతి తెలిసిందే.





# తెలుగు రాకపోయినా ఆ సినిమా 50 సార్లు చూశా

సపోర్టింగ్ రోల్స్ తో కెరీర్ ను స్టార్ట్ చేసిన వర్ష బొల్లమ్మ ఇప్పుడు టాలీవుడ్ లో క్రేజీ హీరోయిన్ గా మారారు. మిడిల్ క్లాస్ మెలోడీస్, ఊరి పేరు భైరవకోన, స్వాతి ముత్యం లాంటి సినిమాలతో తెలుగు ఆడియన్స్ కు బాగా దగ్గరయ్యారు వర్ష బొల్లమ్మ. ఇప్పుడు తమ్ముడు సినిమాతో మరోసారి ప్రేక్షకుల ముందుకొచ్చిన వర్ష ఈ సినిమాలో ఓ హీరోయిన్ గా నటించారు. తమ్ముడు మూవీలో సప్తమి గౌడ మెయిన్ హీరోయిన్ గా నటించగా, వర్ష బొల్లమ్మ మరో ఫీమేల్ లీడ్ గా నటించారు. శుక్రవారం తమ్ముడు సినిమా రిలీజవగా, ఈ సినిమాలో వర్ష యాక్టింగ్ కు ఆడియన్స్ నుంచి మంచి రెస్పాన్స్ వస్తోంది. తమ్ముడు సినిమా ప్రమోషన్స్ లో యాక్టివ్ గా పాల్గొన్న వర్ష బొల్లమ్మ పలు ఇంట్రెస్టింగ్ విషయాలను ఆడియన్స్ తో షేర్ చేసుకున్నారు. ఈ ప్రమోషన్స్ లో వర్ష బొల్లమ్మ తన వ్యక్తిగత విషయాలతో పాటూ ఆమె ఇష్టాలను కూడా బయటపెట్టారు. తాను రవితేజ విక్రమార్కుడు సినిమాను 50 సార్లు చూశానని, సమ్మర్ హాలిడేస్ లో తాను 50 రోజులు తన కజిన్ వాళ్ల ఇంటికి వెళ్లగా అక్కడ తన కజిన్ సిస్టర్ ప్రతీ రోజూ విక్రమార్కుడు సినిమా చూసేదని, తన కజిన్ వల్ల తాను కూడా విక్రమార్కుడు సినిమాను చూడాల్సి వచ్చిందని వర్ష బొల్లమ్మ తెలిపారు. అప్పట్లో డీవీడీలు ఉండటంతో క్యాసెట్ వేసుకుని దాదాపు తాను ఉన్నన్ని రోజులు తన కజిన్ ఒకే సినిమాను చూసిందని, విక్రమార్కుడు లోని సాంగ్స్ అంటే తన కజిన్ కు ఎంతో ఇష్టమని, పాటల కోసం ప్రతీ రోజూ సినిమా మొత్తాన్ని చూసేదని, ఒకవేళ సినిమా వేయకపోతే ఆ రోజు ఆమెకు చాలా కోపం వచ్చేదని, దీంతో చేసేదేమీ లేక తాను కూడా విక్రమార్కుడు సినిమాను చూశానని వర్ష తెలిపింది. అయితే ఆ సినిమా చూసేటప్పుడు తనకు ఎక్కువగా తెలుగు రాదని, కానీ ఆ సినిమాలోని డైలాగ్స్ మొత్తం తనకు గుర్తున్నాయని, తెలుగు రాకపోయినా రెండు మూడు సార్లు చూశాక విక్రమార్కుడు సినిమా చాలా అద్భుతంగా అనిపించిందని ఆ రోజులను గుర్తు చేసుకున్నారు వర్ష బొల్లమ్మ.

# సెప్టెంబర్‌లో సెట్స్‌పైకి 'స్పిరిట్'



పాన్ ఇండియా స్టార్ ప్రభాస్ ప్రస్తుతం వరుసబెట్టి సినిమాలు చేస్తున్నాడు. 'ది రాజా సాబ్' చిత్ర షూటింగ్ చివరి దశలో ఉండగా హను రాఘవపూడితో 'ఫౌజీ' షూటింగ్ శరవేగంగా జరుగుతోంది. ఈ రెండు చిత్రాలు కూడా వేర్వేరు జోనర్లలో తెరకెక్కుతుండటంతో అభిమానులు ఈ సినిమాల కోసం ఎంతో ఆసక్తిగా ఎదురు చూస్తున్నారు. ఇక ఈ సినిమాల తర్వాత ప్రభాస్ నెక్స్ట్ చిత్రం దర్శకుడు సందీప్ రెడ్డి వంగాతో చేయనున్నాడు. 'స్పిరిట్' అనే టైటిల్‌తో తెరకెక్కనున్న ఈ సినిమాలో ప్రభాస్ ఓ పోలీస్ ఆఫీసర్ పాత్రలో కనిపిస్తాడు. అయితే, ఈ సినిమాకు సంబంధించిన ప్రీ-ప్రొడక్షన్ పనులు శరవేగంగా జరుగుతున్నాయి. ఈ చిత్రాన్ని సెప్టెంబర్ నెలలో పట్టాలెక్కించేందుకు చిత్ర యూనిట్ ప్రయత్నిస్తున్నట్లు తెలిసింది. ఈ వార్తతో అభిమానులు ఈ సినిమా ఎప్పుడెప్పుడు పట్టాలెక్కుతోందా.. ఎప్పుడెప్పుడు ఈ సినిమా నుంచి వరుస అప్డేట్స్ వస్తాయా అని మరింత ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు.

# పెద్ది కోసం బుచ్చిబాబు నెక్స్ట్ లెవెల్ ప్లాన్..

ఇండస్ట్రీలో కొన్ని సినిమాల ఫలితాలు తర్వాత రాబోయే సినిమాలపై ప్రభావం చూపుతాయనే సంగతి తెలిసిందే. రీసెంట్ గా కమల్ హాసన్ హీరోగా మణిరత్నం దర్శకత్వంలో వచ్చిన థగ్ లైఫ్ సినిమా ఎఫెక్ట్ రామ్ చరణ్ సినిమా పెద్ది విషయంలో కూడా ఉంది. దానికి కారణం ఈ రెండు సినిమాలకూ మ్యూజిక్ డైరెక్టర్ ఏఆర్ రెహమాన్ కావడం. థగ్ లైఫ్ సినిమా డిజాస్టర్ లో రెహమాన్ పాత్ర కూడా ఉంది. ఆ సినిమాకు రెహమాన్ తన మార్క్ మ్యూజిక్ ఇవ్వడంలో విఫలమయ్యారు. దీంతో రెహమాన్ తమ హీరోతో చేస్తున్న పెద్ది సినిమాకు ఎలాంటి మ్యూజిక్ ఇస్తారోనని చరణ్ ఫ్యాన్స్ తెగ టెన్షన్ పడుతున్నారు. మణిరత్నం లాంటి తలలు పండిన డైరెక్టర్‌కే రెహమాన్ థగ్‌లైఫ్ లాంటి ఆల్బమ్ ఇస్తే, కేవలం ఉప్పెన అనుభవం మాత్రమే ఉన్న బుచ్చిబాబుకు ఎలాంటి మ్యూజిక్ ఇస్తారో అని కంగారు పడుతున్నారు. అయితే బుచ్చిబాబును అంత తక్కువ అంచనా వేయడానికి వీల్లేదు. ఉప్పెన సినిమా చేస్తున్నప్పుడు దేవీ శ్రీ ప్రసాద్ నుంచి ఛార్ట్‌బస్టర్ ఆల్బమ్ ను తీసుకున్న బుచ్చిబాబు ఇప్పుడు పెద్దికి కూడా అలాంటి ప్లానే వేశారట. పెద్ది సినిమాలో సాంగ్స్ కోసం బుచ్చిబాబు, రెహమాన్ కు ఒక్కో సాంగ్ కు మూడు రిఫరెన్సులు ఇచ్చి వాటిని బేస్ చేసుకుని తన సినిమాకు ది బెస్ట్ ఇవ్వమని కోరారట. అయితే బుచ్చిబాబు రిఫరెన్సులుగా ఇచ్చిన పాటల్లో ఎక్కువ శాతం ఒకప్పుడు రెహమాన్ ఇచ్చిన ఛార్ట్ బస్టర్ సాంగ్స్ ఉండటం విశేషం. ఇవన్నీ చూసి బుచ్చిబాబు కు మ్యూజిక్ పై ఎంత పట్టుందో తనకు అర్థమైందని రెహమాన్ తన డైరెక్టర్ గురించి రీసెంట్ గా ఓ సందర్భంలో ఎలివేషన్లు ఇస్తున్నారు. వాస్తవానికి థగ్ లైఫ్ సినిమాలో గొప్ప మ్యూజిక్ చేసేంత కథ కూడా లేదు. అయితే థగ్ లైఫ్ సినిమా డిజాస్టర్ తర్వాత ఉన్న అంచనాలను పెద్ది టీజర్ తోనే రెహమాన్ చాలా వరకు క్లియర్ చేశారు. గేమ్ ఛేంజర్ తో డిజాస్టర్ అందుకున్న చరణ్ ఫ్యాన్స్ కు పెద్ది మూవీకి సంబంధించిన ప్రతీ విషయంలోనూ కంగారు ఉండటం సహజం. కానీ రెహమాన్ మాటలు వింటుంటే బుచ్చిబాబు పెద్ది విషయంలో తాను అనుకున్న అవుట్‌పుట్ వచ్చే వరకు ఎవరినీ అంత ఈజీగా వదిలేలా కనిపించడం లేదు. ప్రస్తుతం పెద్ది షూటింగ్ నిర్విరామంగా జరుగుతుంది. ఈ నెలలోనే సాంగ్స్ షూట్ కు వెళ్లనున్నట్టు తెలుస్తోంది. వచ్చే ఏడాది మార్చి 27న పెద్ది సినిమా రిలీజవనుండగా, ఈ సినిమాలో జాన్వీ కపూర్ హీరోయిన్ గా నటిస్తున్నారు.



# రేపిస్టులు ఎంపీలు అవుతుంటే లేని బాధ, రణ్‌బీర్‌పై ఎందుకు?: గాయని చిన్మయి



ప్రముఖ గాయని చిన్మయి శ్రీపాద సోషల్ మీడియాలో చేసిన వ్యాఖ్యలు తీవ్ర చర్చనీయాంశంగా మారాయి. 'రామాయణం' చిత్రంలో శ్రీరాముడి పాత్రలో రణ్‌బీర్ కపూర్ నటించడంపై ఓ నెటిజన్ అభ్యంతరం వ్యక్తం చేయగా, అత్యాచారాలకు పాల్పడిన వారు ఎన్నికల్లో గెలుస్తున్నప్పుడు లేని బాధ, ఓ నటుడి ఆహారపు అలవాట్లపై ఎందుకంటూ ఆమె ఘాటుగా ప్రశ్నించారు. ఈ వ్యాఖ్యలతో సోషల్ మీడియాలో కొత్త దుమారం రేగింది. వివరాల్లోకి వెళితే.. 'బీఫ్ తినే రణ్‌బీర్ రాముడి పాత్ర పోషించడమేంటి? మన కర్మ!' అని ఓ సోషల్ మీడియా యూజర్ పోస్ట్ చేశారు. దీనిపై స్పందించిన చిన్మయి, "దేవుడి పేరుతో ఓ బాబాజీ రేప్ చేస్తాడు... జైల్లో నుంచి బయటకు వచ్చి ఎన్నికల్లో ఓట్లు కూడా సంపాదించి గెలవొచ్చు... ఇదే భక్త్ ఇండియా. అలాంటప్పుడు ఎవరో ఏదో తిన్నారంటే అదేం పెద్ద సమస్య కాదు కదా?" అంటూ బదులిచ్చారు.
చిన్మయి వ్యాఖ్యలపై నెటిజన్లు భిన్నాభిప్రాయాలు వ్యక్తం చేశారు. కొందరు ఆమెకు మద్దతు పలకగా, మరికొందరు విమర్శించారు. 'ఒక చెడ్డ పనిని మరోదానితో ఎలా పోలుస్తారు?' అని ఓ వ్యక్తి ప్రశ్నించగా, "రేపిస్ట్ ఎంపీగా గెలిస్తే మీకు ఏమీ అనిపించదు. కానీ బీఫ్ తినే వ్యక్తి రాముడి పాత్ర పోషిస్తే మాత్రం గుండెల్లో మంట. ఈ విషయంలో మీకేం అనిపించట్లేదా?" అని ఆమె ఎదురు ప్రశ్నించారు. తనను విమర్శించిన మరికొందరికి కూడా చిన్మయి తనదైన శైలిలో సమాధానాలు ఇచ్చారు.కాగా, నితీశ్ తివారీ దర్శకత్వంలో భారీ బడ్జెట్‌తో 'రామాయణం' చిత్రం తెరకెక్కుతోంది. ఇందులో రణ్‌బీర్ కపూర్ రాముడిగా నటిస్తుండగా, హన్స్ జిమ్మర్, ఏఆర్ రెహమాన్ వంటి దిగ్గజాలు సంగీతం అందిస్తున్నారు. ఈ చిత్రాన్ని 2025 దీపావళికి విడుదల చేసేందుకు నిర్మాతలు సన్నాహాలు చేస్తున్నారు.

Printed , Published and Owned by Marepally Ashok , Printed at Dilip Offset Printers, H.NO. 4-110, Durga Nagar, Dilsukhnagar, Hyderabad , Ranga Reddy District -500060 and Published from H. No 18-353/1,Vijaya Nagar Colony, Hajipally Road, Farooq Nagar, Ranga Reddy District — 509216 Telangana State. Editor : Marepally Ashok, RNI.No :TELTEL/2023/85745. E mail id : ashok.laghs123@gmail.com. Cell. No: 8978701613